K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 189, పేజీలు - 09
శనివారం, అక్టోబర్ 07, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కన్నీటితో బీఆర్ఎస్‌కు
# గుడ్ బై

- బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఎమ్మెల్యే రేఖా నాయక్
- ఖానాపూర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడంపై అసంతృప్తి
- జాన్సన్ నాయక్ ఎలా గెలుస్తాడో చూస్తానని సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి నేతలు బహిరంగంగానే తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల బీఆర్ఎస్ తరపున పోటీ చేసేవారి మొదటి 6లో ▶



# ప్రతిపక్షాలపై
# ఎన్నికల జిమ్మిక్కులు

- రాష్ట్రంలో హీటెక్కుతున్న ఎన్నికల రాజకీయం
- ప్రతిపక్షాలపై బ్రహ్మాస్త్రం ప్రయోగించేందుకు కేసీఆర్ కసరత్తు
- కాంగ్రెస్ గ్యారెంటీలకు దీటుగా బీఅర్ఎస్ పథకాల రూపకల్పన
- రైతుబందు సాయం ఎకరానికి మరో వెయ్యి పెరిగే ఆవకాశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల రాజకీయం హీటెక్కుతోంది. ఏ క్షణమైనా ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థుల జాబితాను ప్రకటించి మేనిఫెస్టో పైన కసరత్తు ప్రారంభించింది. అటు కాంగ్రెస్ బీజేపీ అభ్యర్థుల తుది ఖరారు పై తర్జన భర్జన పడుతున్నాయి. ఈ సమయంలోనే హ్యాట్రిక్ విజయం లక్ష్యంగా ప్రతిపక్షాల పైన ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రహ్మాస్త్రం సంధించేందుకు సిద్ధమవుతున్నారు.

### కేసీఆర్ కసరత్తు

తెలంగాణ ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలనేది కాంగ్రెస్ ఆకాంక్ష. కర్ణాటక తరువాత తెలంగాణలోనూ తమకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆ పార్టీ నేతలు లెక్కలు వేస్తున్నారు. బీజేపీ తాము రేసులో ఉన్నామంటూ తాజాగా ప్రధాని మోదీ తెలంగాణ కు వరాలు ప్రకటించారు. ఇక, అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. హ్యాట్రిక్ విజయం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ నిర్ణయాలకు ధీటుగా కొత్త పథకాల అమలుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమాన్ని పెంచి మరింతగా మహిళా ఓట్ బ్యాంక్ సొంతం చేసుకొనే లక్ష్యంగా కేసీఆర్ కీలక ప్రకటనకు సిద్ధం అవుతున్నారు. 6లో ▶

## 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా
# ఇండియా వ్యూహాలు

- ఖర్గే, రాహుల్‌తో శరద్ పవార్ భేటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇండియా పావులు కదుపుతోంది. ఇండియాలోని పార్టీలు ఇప్పటికే మూడు సార్లు సమావేశమయ్యాయి. ముంబై భేటీ తర్వాత సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు జరగలేదు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీలతో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ భేటీ అయ్యారు. భోపాల్‌లో జరగాల్సిన బహిరంగ సభ రద్దవడంతో అగ్రనేతల భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులతో పాటు రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికల్లో భాజపాను ఢీకొట్టేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించినట్టు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు కొనసాగిన ఈ భేటీలో ఇండియా కూటమి తదుపరి 6లో ▶

## బెయిల్, కస్టడీ పిటిషన్లపై
# తీర్పు రిజర్వ్

- చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లు
- ఏసీబీ కోర్టులో ముగిసిన వాదనలు
- తీర్పు రిజర్వ్, సోమవారం వెల్లడి

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ పూర్తయ్యింది. మూడు రోజులుగా కొనసాగిన వాదనలు శుక్రవారంతో ముగిశాయి అయితే తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. సోమవారం తీర్పును వెల్లడిస్తామని తెలిపారు. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ ప్రమోద్‌కుమార్ దూబే సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బెయిల్ పిటిషన్‌పై గురువారమే చంద్రబాబు తరఫు న్యాయవాదులు వాదనలు పూర్తి చేయగా సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మరికొన్ని వాదనలు వినిపిస్తానని కోర్టును కోరారు. దీంతో శుక్రవారం ఆయన మరికొన్ని అంశాలను కోర్టు దృష్టికి



తీసుకెళ్లగా బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. స్కిల్ స్కామ్ లో ఆడిటర్ వెంకటేశ్వర్లు ని విచారించాల్సి ఉందన్నారు సుధాకర్ రెడ్డి. ఈ నెల 10 న సీఐడీ విచారణకి రావాలని ఆడిటర్ వెంకటేశ్వర్లుకి 6లో ▶



## నేతలంతా గ్రామాలకు
# వెళ్లి ప్రచారం చేయాలి

- బీజేపీ నేతలకు జేపీ నడ్డా దిశానిర్దేశం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ నేతలంతా గ్రామాలకు వెళ్లాలని, ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశించారు. మేడ్చల్ లో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదో తరగతి క్వశ్చన్ పేపర్, టీఎస్ పీఎస్సీ లీకేజీలకు పాల్పడిన ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు.

టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల 30 లక్షల మంది యువత జీవితాలు ఆగమయ్యాయని నడ్డా ఆవేదన వ్యక్తంచేశారు. రజాకార్లతో చేతులు కలపడానికి కేసీఆర్ సిగ్గుండాలి అని నడ్డా ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని స్పష్టం చేసారు. 6లో ▶

# ఓవర్ టూ ఢిల్లీ

- ఏక్షణమైనా తెలంగాణ ఎన్నికల షెడ్యూల్
- తెలంగాణ సహా 5 రాష్ట్రాల్లో ఎన్నికలు
- ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- 2, 3 రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయనున్న సీఈసీ




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణతోపాటు దేశంలోని 5 రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రక్రియలన్నీ పూర్తి కాగా.. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈనెల 8 నుంచి 10 లోపు ఎప్పుడైనా కేంద్ర ఎన్నికల 6లో ▶

## చంద్రబాబు భద్రతపై
# ఆందోళన ఉంది

- జైల్లో ఉంచినా ఆయన అధైర్యపడలేదు
- మా కుటుంబం మొత్తాన్ని రోడ్డుపైకి తెచ్చారు
- న్యాయం ఆలస్యం కావచ్చేమో.. కానీ, మా వైపే
- రాజమండ్రి జైలు వద్ద నారా లోకేష్



రాజమండ్రి (ప్రశ్న న్యూస్) ప్రజల తరపున పోరాడితే చంద్రబాబు నాయుడిపై దొంగ కేసు పెట్టారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. 28 రోజులుగా రిమాండ్‌లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల తర్వాత ఢిల్లీ నుంచి వచ్చిన లోకేష్ తన తల్లి భువనేశ్వరి, సతీమణి బ్రాహ్మణితో కలిసి శుక్రవారం (అక్టోబర్ 6) మధ్యాహ్నం రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడిని ములాఖత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జైల్లో చంద్రబాబు భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. 'రాజమండ్రి జైలుపై దాడి చేస్తామని కొందరు లేఖ రాశారు. కొందరు జైలుపై నుంచి డ్రోన్ ఎగరేశారు. జైల్లో కొంత మంది నక్సల్స్, గంజాయి అమ్మేవారు ఖైదీలుగా 6లో ▶

# సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం

- ఎన్నికల స్టాంట్ అంటున్న విపక్షాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో విద్యార్థుల కోసం మరో సరికొత్త పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, వారి దృష్టి చదువుపై మరింత ఫోకస్‌గా ఉండేలా అల్పాహారం అందిస్తోంది. ముఖ్యమంత్రి అల్పాహార పథకం పేరుతో అమల్లోకి తీసుకొచ్చిన ఈ పథకం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పేరుతో ఈ పథకాన్ని మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఆర్థికమంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల జిల్లాపరిషత్ పాఠశాలలో పథకాన్ని స్టార్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో కూడా వివిధ శాఖల మంత్రులు ఈ పథకం ప్రారంభోత్సవంలో 6లో ▶

## అధికారంలో ఉంటే
# గులాం చేయాలా.?

- గన్‌మెన్ చెంప చెల్లుమనిపించిన హోంమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ మంత్రులు సహనం కోల్పోతున్నారు. ఎన్నికల ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న ముఖ్యమైన మంత్రి కేటీఆర్, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కార్యకర్తకన్నా అధ్వానంగా మాట్లాడుతున్నారు. రాయడానికి కూడా ఇబ్బందికరంగా ఉండే భాష విపక్షాలపై వాడుతున్నారు. బస్తీమే సవాల్ అంటూ ఛాలెంజ్‌లు చేస్తున్నారు. కీలక మంత్రులే అలా చేయగా ఏం లేనిది తాము చేయి చేసుకుంటే తప్పా అని భావిస్తున్నారు. కొందరు మంత్రులు ఇతరులపై చేయి చేసుకుంటూ రాష్ట్ర మంత్రులు తరచూ వివాదాల్లో నిలుస్తున్నారు. తాజాగా హోంమంత్రి మహమూద్ అలీ తన గన్‌మెన్ చెంప చెల్లుమనిపించారు.

### తలసాని పుట్టిన రోజుకు వెళ్లి

సినిమాటోగ్రఫీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ 6లో ▶



## నా పైన జరుగుతున్న కుట్రని తిప్పి కొట్టండి

**– నన్ను గెలిపిస్తే ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తా**

**– పుట్ట మధుకర్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గం లో తనపై ట్రోల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు గురువారం 11 రోజులపాటు నియోజకవర్గంలో జరిగిన ఆశీర్వాద ముగింపు సభలో ఆయన మాట్లాడారు. తాను ఎప్పుడూ బడుగు బలహీన పేద ప్రజల అభ్యున్నతి కొరకే పాటు పడతానని అలాంటి తనను ఎదగకుండా నియోజకవర్గంలో కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టించాల్సిన బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రజలు తనను ఎంతో ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటితో అయిపోలేదని ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుళ్ళు కుతంత్రాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 45 వేల మంది సభ్యత్వం తీసుకున్నవారు ఉన్నారని వారు తమ తమ కుటుంబ సభ్యుల్ని అప్రమత్తం చేయాలని ఆయన కోరారు. అనంతరం పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ పుట్ట మధు పులి లాంటి వ్యక్తి అని గెలిపించుకోవాల్సిన?? బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. అలాగే మధును గెలిపించి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గం లోని సమస్యలన్నీ పరిష్కరించే సత్తా ఆయనకు ఉందన్నారు. ఎన్నికల వరకు కార్యకర్తలు రాత్రింబగళ్లు కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 100 స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు హర్షిని, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో పాటు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## మీరు ప్లెక్సీలు చింపినంత మాత్రాన

## ప్రజల్లో శ్రీధర్ బాబుకు ఆదరణ తగ్గదు



**మంథని (ప్రశ్న న్యూస్ )** ప్లెక్సీలు మాత్రమే మీరు చింపగలరు ప్రజల్లో అభిమానాన్ని కాదు మంథని మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పాతపెట్రోల్ బంక్ చౌరస్తాలో దర్నచేసి అనంతరం మంథని మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల ఫ్లెక్సీ చింపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి మంథని మున్సిపల్ అనుమతి తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి ఆరు గ్యారంటీ హామీలతో కూడిన ఫ్లెక్సీని మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేయడం జరిగిందని.కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు 6 గ్యారంటీల ఫ్లెక్సీని టీఆర్ఎస్ గుండాలు అర్ధరాత్రి చింపివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు .టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లో ఆదరణ కోల్పోయి, పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన లభించక, కాంగ్రెస్ పార్టీకి వస్తున్నటువంటి అశేషఆదరణను చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సిని చింపివేయడనీ తీవ్రంగా ఖండించారు.అధికారంలో ఉండి పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని, దళితబంధు, %దీజ% బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లులు తమ కార్యకర్తలకే ఏలా ఇస్తారని ప్రజలు నిలదీశారని తెలిపారు. మంథనిలో టిఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలు, గూండా రాజకీయాలు ,రౌడీయిజం నశించాలని కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చింపిన దుండగులను వారి వెనుక ఉండి ప్రోత్సహించిన వారిని పోలీసు వారు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ మహిళా విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించడం అవివేకం

**– కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీని చింపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి**

**– పాత పెట్రోల్ బంకు వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా**



**మంథని(, ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న నిరోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ఫ్లెక్సీలు చించి వేయడం వాళ్ల అవివేకానికి నిదర్శనం అని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత పెట్రోల్ బంకు వద్ద ఈ విషయమై ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పర్మిషన్ తీసుకొని కట్టిన ఫ్లెక్సీలను చించి వేయడం సిగ్గుచేటు అన్నారు. అలాగే అధికారంలో ఉండి పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని దళిత బంధు, బీసీ బందు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. మంథనిలో బిఆర్ఎస్ పార్టీ హత్య రాజకీయాలు గుండాయిజం రౌడీయిజం చేస్తుందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, టౌన్ అధ్యక్షుడు పోలు శివ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పెంద్రు రమాదేవి సురేష్ రెడ్డి, చొప్పకట్ల హనుమంత్, కాంగ్రెస్ నాయకులు మంథని లింగయ్య, ఆర్ల నాగరాజు, పెంటరి రాజు, ఐ ఎన్ టి యు సి నాయకుడు పేరవేణి లింగయ్య యాదవ్, లైసెట్టి రాజు, మంథని శ్రీనివాస్, ఆరేల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలే ఆయుధం..

## అడ్డురాని పేదరికం..!!

**– బెటాలియన్ కానిస్టేబుల్ కొలువు సాధించిన కార్తీక్..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) చిన్న చిన్న కష్టాలకే కుంగిపోయి జీవితమే అయిపోయిందని బాధ పడిపోతున్న యువత ప్రస్తుత సమాజంలో అనేక మంది తారసపడుతున్నారు. కానీ వచ్చిన అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని పేదరికాన్ని జయించి తమ కలలను నిజం చేసుకుంటున్న వారు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. వీరు నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తారు. పేద కుటుంబానికి చెందిన యువకుడైన కార్తీక్ చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండేవాడు. ఎప్పటికైనా ఉద్యోగం సాధించడమే అతడి ధ్యేయం. అయితే అతడి కుటుంబ పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవు. అయినా నిరాశ పడకుండా పట్టుదలతో కష్టపడి చదివి పోలీస్ కొలువు సాధించాడు. భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామం, నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తిరువేదుల కార్తీక్ (సత్యం-వెంకటమ్మ) దంపతుల కుమారుడు బుధవారం ప్రకటించిన పోలీస్ ఫలితాలలో బెటాలియన్ కానిస్టేబుల్ కొలువు సాధించి. తన కలను ఆనందంగా నెరవేర్చుకున్నాడు. అతడి జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకం..

## భద్రత కోసం హెల్మెట్ ధరించండి : ఎస్సై పురుషోత్తం



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ద్విచక్ర వాహనదారుల భద్రతకోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సరైన పత్రాలు కలిగిఉండాలని జూలూరుపాడు మండల ఎస్ఐ. బి పురుషోత్తం గురువారం తన పోలీస్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ. బి పురుషోత్తం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరారు.18 ఏళ్ల దాటిన వారంతా చట్టపరంగా మోటార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. పిల్లలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షకు అర్హులు అవుతారని తెలిపారు జాతీయ రహదారులపై నిర్లక్ష్యంగా వాహనం నడపడం చేయకూడదని, డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల మరణాలు సంభవించడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వైకల్యం చెందిన వారి పరిస్థితి దయనీయంగా మారుతోందని తెలిపారు. చాలామంది యువకులు రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించలేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయలతో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రజల రక్షణనే పోలీసుల ధ్యేయం అన్నారు. వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు, సరైన పత్రాలు లేనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కుల వృత్తుల ప్రోత్సాహం కోసం ప్రభుత్వం ఆర్థిక సాయం

**– ఎమ్మెల్యే మదన్ రెడ్డి మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో సాయి కృష్ణ ఫంక్షన్ హల్ లో కుల వృత్తుల కోసం ప్రభుత్వ%శీ% ఆర్థిక సాయం అందజేత.వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా కుల వృత్తుల ప్రోత్సాహం కోసం నియోజకవర్గ స్థాయి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారము నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిష, అతిదులుగా హాజరైన నర్సాపూర్ శాసన సభ్యులు చిలుముల మధన్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్ సునిత లక్ష్మ రెడ్డి లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ చక్కని ఆలోచనతో కుల వృత్తుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చేతి వృత్తులను ముందుకు తీసుక వెళ్లి ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం బీసీ బంధు పేరట లబ్దిదారులకు రూ లక్ష ఆర్థికసాయంఅందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోనీ నర్సాపూర్, కౌడిపల్లి,శివంపెట్,మండల లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరి రూ ఒక లక్ష చొప్పున చెక్కులు అందిస్తున్నట్లుపేర్కొన్నారు.ఈకార్యక్రమంలో,గ్రంథాలయ ఛైర్మెన్ చంద్రగౌడ్,చిట్టి దేవేందర్,మన్సూర్, రాష్ట్ర నాయకులు శ్రీధర గుప్తా,సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపిటిసి, జెడ్పీటీసీ లు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి..!!

**– ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏడుపాయలు నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుపాయల్లో భక్తులకు వసతుల కల్పనపై దృష్టి సారించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఏడుపాయల అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఈ నిధులతో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాల ని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాలా గౌడ్ ఆలయ ఈవో మోహన్ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ధర్మకర్తలు మానమ్మ కిషన్, సిద్ధిరాములు, వెంకటేశం, మనోహర్,నాగభూషణం,మోహన్రావు, సాయిలు,పెంటయ్య చక్రపాణి , రఘువీర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం విద్యార్థులకు ఒక వరం

**– ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** అల్పాహార పథకం విద్యార్థులకు వరమని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కొత్త పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం మెదక్ పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మది లో నుండి పుట్టిన పథకం అల్పాహార పథకం అని తెలిపారు. దశలవారీగా ప్రతి పాఠశాలలో అల్పార కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ముఖ్యంగా రైతుల కోసం ఉచిత కరెంటు, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి పథకాలతో రైతుల గోసలు తీర్చారని పేర్కొన్నారు. అలాగే మెదక్ పట్టణంలో జిల్లా కేంద్రం ఏర్పాటు ఎస్పీ ఆఫీసు, సీసీ రోడ్ల నిర్మాణం, మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం ఇలా అనేక సంక్షేమ పథకాలతో మెదక్ పట్టణాన్ని అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాల, మైనార్టీ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం పెట్టి విద్యార్థుల పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అల్పాహార కార్యక్రమం వల్ల ప్రతి విద్యార్థి ఉపయోగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ గుప్తా, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,ఏఎంసి చైర్మన్ బట్టి జగపతి పట్టణ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– కనీస వసతులు లేకున్నా గ్రామాలలో నీరు తప్పతున్న భగీరథులు**

**– సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చిన అందులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు మాత్రం గాలికి ప్రభుత్వం వదిలేసిందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ లో మిషన్ భగీరథ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు చాలి చాలని జీతాలు ఇస్తూ చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే గొప్ప పథకంగా గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం %జూ×,ాఖీ% సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. నర్సాపూర్ భూరత్న కాన్సెషన్ యాజమాన్యం ప్రభుత్వ కాంట్రాక్టులో ఉంటు వేతనాలు పెంచకుండా వేధిస్తోందని మండిపడ్డారు. నర్సాపూర్ కేంద్రంగా 9 మండలాలు, 524 గ్రామాలలో నీరు అందిస్తున్న కార్మికులకు కనీసం పెట్రోల్ ఖర్చులు కూడా ఇవ్వడంలేదన్నారు. వెంటనే ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున్న ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, స్వామి, సురేష్, సంతోష్, నర్సింలు, కృష్ణ, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు..!!

**– టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో బీసీ బందు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వెళ్లినా టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ గారిని పోలిస్లు ఆక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ బందు పేరుతో ప్రజలను వంచిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సునీత లక్ష్మ రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు వారి అనుచరులకు మాత్రమే బీసీ బంద్ చెక్కులు ఇస్తున్నారు అన్ని అన్నారు. బిసి బందు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఒకరికి ఇద్దరికీ మాత్రమే బీసీ బంద్ చెక్కులు ఇస్తున్నారు అని అన్నారు. బీసీ బంధు వెనుకబడిన తరగతుల కుటుంబలకు ఇవ్వవలసిన బీసీ బందును అధికార బీఆరెస్ బడానాయకులకు ఇస్తున్నారని, ఇది బీసీ బంధు కాదని బిఆరెస్ బంధు లా ఉందనీ అన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులు బిఆర్ఎస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీసులకు తీవ్ర వాగ్దానం చోటుచేసుకుంది.నియోజకవర్గ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్ రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్ నర్సాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు.

# ముదిరాజ్‌లు కలిసి పనిచేస్తేనే గౌరవం

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ముదిరాజులంతా కలిసిమెలిసి ఉంటూ ముందుకు వెళ్తేనే అనుకున్నది సాధ్యమవుతుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలం రాజి పేటలో ముదిరాజ్ సంఘం భవనానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ సహకారంతో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజులంతా ఐక్యంగా ఉంటూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ముదిరాజ్ లు ఐక్యంగా పనిచేస్తూ గ్రామీణ స్థాయిలో కూడా అడుగులు వేస్తున్నారని రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తేనే ముదిరాజ్ లకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లను గుర్తించినప్పుడే ముదిరాజ్ లకు గౌరవం దక్కుతుందన్నారు. గ్రామస్థాయి ముదిరాజులంతా కలిసిమెలిసి ఉండి అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాండ్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు గాండ్ల చెన్నయ్య, కార్యదర్శి మన్నే లక్ష్మీ నరసయ్య, మాజీ అధ్యక్షుడు సుంకే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బాంచ నాగభూషణం, గాండ్ల సత్యనారాయణ, కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్ ముదిరాజ్, గ్రామ సర్పంచ్ లింగం గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ మాధవి శివ, అశోక్ గౌడ్, ముదిరాజులు ఉన్నారు.

# జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్ల పంపిణీ చేసిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు,

- బహుజన రైటర్స్ జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత చార్ల మణిదీప్





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి స్వర్గీయ చార్ల మానయ్య ఆశయ సాధనకు తన వంతు సహాయంగా పేద ప్రజలకు సహాయంగా నిలుస్తున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు, బహుజన రైటర్స్ జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత చార్ల మణిదీప్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. శుక్రవారం మణిదీప్ జన్మదిన సందర్భంగా నర్సాపూర్ లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధనకు ప్రతిక్షణం శ్రమిస్తూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లడం లక్ష్యం అన్నారు. తండ్రి చార్ల మావయ్య అడుగుజాడల్లో నడుస్తూ ఎక్కడ పేదరికం ఉన్నా అక్కడికే వెళ్లి పేదల పక్షాన ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నాడు

**చర్ల మణిదీప్.**

**మణిదీప్ ను సన్మానించిన ఆంజనేయులు గౌడ్:**

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు, బహుజన రైటర్స్ జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత చార్ల మణిదీప్ ను జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు మల్లేశం, నర్సాపూర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆంజనేయులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

# జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను నిలదీసిన కాకర్లపల్లె దళితులు



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని మండలం గ్రామంలో జరిగిన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం కు హాజరైన పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ని కాకర్ల పల్లె గ్రామస్తులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ఆధ్వర్యంలో దళిత వాడల్లో ఉన్న సమస్యలు మరియు సంక్షేమ పథకాలపై నిలదీశారు. గ్రామానికి కేవలం దళిత బంధు యూనిట్లు కేవలం ముగ్గురికి ఇచ్చారని అలాగే సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి దళిత వాడకం ఒకటే గృహలక్ష్మి మంజూరు చేసి. కాకర్ల పల్లె గ్రామానికి అన్యాయం చేశారని అన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరగా. కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు గృహలక్ష్మి పథకాలు కేవలం మా టిఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తామని అన్నారు. దళిత వాడల్లో విద్యుత్ దీపాలు లేక గత రెండు నెలలుగా చీకట్లో మగ్గుతున్నారని దళిత మహిళలు చీకట్లో బతుకమ్మ ఆడుకోలేకపోతున్నారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించాల్సింది పోయి దళితులపైనే ఎదురుదాడికి దిగడం జడ్పీ చైర్మన్ గారికి సరియైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన పేదలకు దళిత బందు గృహలక్ష్మి ఇచ్చి దళితవాడల్లో కరెంటు బుగ్గలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మందలించి సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ ని కోరారు.

# ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో అధ్యాపక పోస్టులకు ఆహ్వానం




జగిత్యాల(ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలోని ఎస్కే అన్నారు ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఖాళీగా అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ ఒక ప్రకటనలు సూచించారు. కళాశాలలో కామర్స్ రెండు, కంప్యూటర్స్ ఒకటి, ఇంగ్లీష్ రెండు, తెలుగు రెండు, పోస్టులు ఖాళీగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇందుకుగాను బిజీలో ఓసి, బీసీ అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండి నెట్, సెట్, పి హెచ్ డి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని అన్నారు. ఇందుకుగాను అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 10వ తేదీ సాయంత్రం 4.30 గంటలలోగా దరఖాస్తులను సమర్పించవలనని, 11వ తేదీ ఉదయం 10 గంటలకు దరఖాస్తుల పరిశీలన కొరకే ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

# చెరువులో బోటింగ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



కోరుట్ల (ప్రశ్న న్యూస్) ప్రజలకు ఆహ్లాదం కల్పిస్తూ, చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. కోరుట్ల పట్టణంలోని ముద్దల చెరువు మీ ట్యాంక్ బండ్ లో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తో కలిసి బోటింగ్ ను ప్రారంభించారు. ఈ చెరువుల కుటుంబ సభ్యులతో కలిసి బోటింగ్ చేయవచ్చుని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు బోటింగ్ లో వివరించారు.

# అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



జగిత్యాల(ప్రశ్నా న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల్ శాసనసభ్యులు సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావసంత, కలెక్టర్ యాస్మిన్ భాష తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ధరూర్ క్యాంప్ రామాలయ కళ్యాణమండపం వద్ద వంటగది నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో హస్తానిదే హవా

- గడప గడపకు రఘునాథ్ లో ఆరు గ్యారంటీ పథకాల ప్రచారం
- ఎవరెన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పతనం ఖాయం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** రానున్న ఎన్నికల్లో హస్తం పార్టీ విజయదుందుభి మోగిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ,మక్త మహబూబ్ పేట్, పీఏ నగర్ కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల గురించి గడపగడపకు రఘన్న కార్యక్రమంలో గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హవా వీస్తుందని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే అన్ని సర్వేల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని, దాదాపు ఇప్పటికే మెజార్టీ శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తేలిపోయిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని పార్టీల నాయకులు ఆచరణకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తున్నారన్నారు. వాళ్లతో జాగ్రత్త ఉండాలని అన్నారు. ఇందిరమ్మ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో కనిపిస్తుందని కేసీఆర్ ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్‌లో 124వ రోజు ఎమ్మెల్యే ప్రగతియాత్ర

- రూ. 9.2 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ప్రగతియాత్రలో భాగంగా 124వ రోజైన శుక్రవారం ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 గాజులరామారం డివిజన్‌లో పర్యటించారు. ముందుగా కైసర్‌నగర్‌లో రూ. 64 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు, రావి నారాయణ్ రెడ్డి నగర్‌లో రూ. 19 లక్షలు, వెంకటేశ్వర స్వామి టెంపుల్, బాల్లయ్య నగర్‌లో రూ. 21 లక్షలు, మహాదేవపురం యాషూవ మీసయ్య చర్చి వద్ద రూ. 58.5 లక్షలు, మహాదేవపురం సాయి బాబా టెంపుల్ వద్ద రూ. 78.70 లక్షలు, బాలాజీ లేఔట్‌లో రూ. 54.7 లక్షలు, శ్రీవేన్ ఎనక్లేవ్ లో రూ. 35 లక్షలు, ఉషోదయ కాలనీలో రూ. 48 లక్షలు, చంద్రగిరి కాలనీలో రూ. 225 లక్షలు, లెనిన్ నగర్‌లో రూ. 68 లక్షలు, పిఎమ్ రెడ్డి కాలనీలో రూ. 47.5 లక్షలు, ఇందిరా గాంధీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 62 లక్షలు, రోడమెస్త్రీ నగర్ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 30 లక్షలు, శ్రీరామ్ నగర్-ఏ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10 లక్షలు, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ. 10 లక్షలు, శ్రీరామ్ నగర్-బి లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10 లక్షలు, ఎన్.టీ.ఆర్ నగర్ - బి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రూ. 10 లక్షలు, ఎస్.సి.బి నగర్ లో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంకు రూ. 10 లక్షల వ్యయంతో, 129 సూరారం డివిజన్ పరిధిలో శారదా కాలనీ ఎల్గాన్స్ అవెన్యూ ఆవరణలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 41.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, మహిళా నాయకురాలు, కాలనీ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహనా శిబిరం



రాయికల్(ప్రశ్న న్యూస్) రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో ఆరోగ్య అవగాహనా శిబిరం శుక్రవారం రోజు రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేందుకు వైద్యాధికారి డా.కస్తూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఈ కాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మరియు కలుషిత నీరు,కలుషిత ఆహారం ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులపై అవగాహన కల్పించనైనది. ఇట్టి శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న 82 మందికి స్క్రీనింగ్ చేయనైనది. ఇందులో 30 మందికి రక్తపరీక్షలు నిర్వహించి నమూనాలను జగిత్యాల టీ- హబ్ కేంద్రానికి పంపించనైనది. ఈ సీజన్లో నీటి కలుషితం వల్ల టైఫాయిడ్,జాండిస్,అతిసార వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు త్రాగునీటిని మరగకాచి చల్లార్చి త్రాగవలెనని సూచించనైనది. వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించవలెనని,తాజా ఆహారం భుజించవలెనని తెలుపనైనది. పరిసరాలలో,ఇంటి ఆవరణలో నీటి నిలువలతో దోమలు వృద్ది చెంది అవి కుట్టడం వల్ల డెంగ్యూ,మలేరియా, మెదడువాపు,చికెన్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉండటం వల్ల ప్రజలు ఇంటిలో దోమ తెరలు,ఇంటి కిటికీలకు మస్కిటో నెట్ లు,శరీరానికి ఆంటి మస్కిటో లోషన్లు ఉపయోగించటం ద్వారా దోమకాటుకు గురికాకుండా తప్పించుకొనవచ్చునని సూచించనైనది.

దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలలో పనికిరాని వస్తువులైన పడేసిన కొబ్బరి చిప్పలు,కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ వస్తువులు,టైర్లు,కుండలు,డబ్బాలలో నీటిని నిర్మూలించటం,కూలర్లలో నీటిని వారానికి ఒకసారి మార్చటం,పనికిరాని వస్తువులను పడవేయటం మరియు చిన్ననీటి గుంతలను మట్టితో కప్పివేయవలెనని తెలుపనైనది. ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.కె.సతీష్ కుమార్,గ్రామ సర్పంచ్ బత్తిని రాజేష్,ఎం.పి.టి.సి.మందుల శ్రీనివాస్ మరియు సి.హెచ్.ఒ. ప్రమీల హెచ్ ఇ ఓ ఎం.శ్రీనివాస్,సూపర్వైజర్స్ టి. శ్రీధర్,బి.రత్నమనిక్యం లాబ్ టెక్నీషియన్ రాజమణి,ఏఎన్ఎం దేవలక్ష్మి,లావణ్య లు, బ్రీడింగ్ చెకర్ లవకుమార్,గ్రామకార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.

# జగిత్యాల అసెంబ్లీ బరిలో జనసేన పోటీకి సిద్ధం

- జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ జనార్దన్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ స్థానంలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 32 అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీచేస్తున్నట్లు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడం తెలిసిందేనన్నారు. ఈ 32 స్థానాల్లో జగిత్యాల ఉందని అన్నారు. ప్రజారాజ్యం పార్టీ రూపంలో జగిత్యాల లో స్థిరమైన ఓటుబ్యాంక్ ఉందని అందుకే ఇక్కడ పోటీ చేస్తామని తమ సత్తా చూపుతామని జనార్దన్ పేర్కొన్నారు. వారాహి లో పవన్ కళ్యాణ్ జగిత్యాల నియోజకవర్గంలో పర్యటిస్తాడని చెప్పారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉన్నామని ఈ సారి ఎన్నికల్లో జగిత్యాల ఓటర్లు జనసేన అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపిస్తారనే ఆశాభావాన్ని బెక్కం జనార్దన్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగితాల పట్టణ అధ్యక్షులు చింత సుధీర్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు బొల్లి రాము, లక్ష్మణ్, తాటిపల్లి అజయ్, మండల అధ్యక్షులు కాసవేణి మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని బాబుగౌడ్, శివకుమార్, సారంగాపూర్ మండల అధ్యక్షులు తోకల శ్రీధర్, పర్వేజ్, కిరణ్ సింగ్, గట్ల శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేటలో బతుకమ్మ చీరల పంపిణీ



**రాయికల్(ప్రశ్న న్యూస్)** రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సర్పంచ్ జాన స్వరూప గోపి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలను ఆడపడుచులు గా భావిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాంప్రదాయ పండుగలలో బతుకమ్మ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా చీరలు అందజేస్తున్నారని అలాగే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందాలని ఉద్దేశంతో అనేక పథకాలను తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాన సారిక గంగాధర్, ఉప సర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యదర్శి వేణుగోపాల్, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు అందజేసిన ముద్దం.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకుట్పల్లి నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికంగా స్థిరపడడమే కాకుండా వారి బాగోగులు చూసుకోవడమే నా బాధ్యత అంటున్నారు కూకుట్పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు.ఈ నేపధ్యంలో అన్ని డివిజన్లలో మహిళలను చైతన్య పరుస్తూ వారు ఏ రంగంలో ప్రాధాన్యత చూపిస్తున్నారో తెలుసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో కొన్ని "బిసి"బంధు, "దళిత బంధువు"ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు వివిధ రంగాల్లో స్థిరపడుతున్నారు . అదిగాక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఖార్ధ్ సంస్థ ద్వారా నియోజకవర్గం పరిధిలోని మహిళలకు వందల సంఖ్యలో కుట్టు మిషన్లు అందజేసిన దాఖలాలు కోకొల్లలు.అలాగే బోయిన్ పల్లి డివిజన్ లో నిన్న ఎస్సీ బస్తీ వీకర్స్ అసోసియేషన్ సామాజిక భవనంలో "52"మంది మహిళలకు ఖార్ధ్ సంస్థ శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ చేతులు మీదుగా అందజేశారు.ముద్దం మాట్లాడుతూ గత కొంత కాలంగా ఎస్సీ బస్తీ వీకర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాలులో శిక్షణ పొందిన మహిళలు.చేతి వృత్తి పనిలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఖార్ధ్ సంస్థ నిర్వాహకులు ధృవపత్రాలు అందజేసిన విషయం విదితమే, ప్రస్తుతం సమాజంలో "లేడీస్ సెలక్షన్స్" పేరుతో కొత్త కొత్త డిజైన్లతో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.నచ్చితే ధరను పట్టించుకోకపోవడం లేదు మహిళామణులు.ప్రస్తుతం మహిళా లోకానికి ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతూ వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే విధంగా ఉందన్నారు కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్. ఈరోజు సోదరీమణులకు తన చేతులు మీదుగా "52"మందికి కుట్టు మిషన్లతో పాటు పది కేజీలు బియ్యం పంపిణీ చేశారు.అలాగే లబ్ధిదారు లందరికి శుభాకాంక్షలు కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కలనర్సింగ్ రావు, బిఆరెఎస్ డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, డివిజన్ జనరల్ సెక్రటరీ హరి నాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మట్టి శ్రీను,, శ్రీనివాస్ రెడ్డి, బిఆరెఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు పోచయ్య, కుమార్, దేవేందర్, గణేష్,పద్మలత,శాలిని, చారి, సుప్రియ ,సుమలత, గణేష్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలలో మొండి చేయి

- ప్రభుత్వ పథకాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే అగ్ర తాంబూలం
- పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల అందకపోవటంపై భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిరసన
- అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని ఆర్డిఓ కు వినతి పత్రం ఇచ్చిన భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య



భద్రాచలం (ప్రశ్న న్యూస్ ) భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు ఇవ్వకుండా,కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు వర్తింపజేయడంపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచల శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తెలంగాణ స్టేట్ ఎల్ఈఎం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ పాల్గొని ప్రతి ప్రభుత్వ పథకం పేద ప్రజలకే చెందాలని ఆర్డిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు



ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటూ అర్హులైన పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని రాజ్యాంగబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి గౌరవం లేకుండా టిఆర్ఎస్ పార్టీ మంత్రులు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ జిల్లాలోని అధికారులపై ఒత్తిడి తెచ్చి మరి వారి పార్టీ నాయకులు కార్యకర్తలకి ప్రభుత్వ పథకాల దోచిపెడుతున్నారు. పేద ప్రజలకు ప్రభుత్వాపథకాలు అందకుండా దోచుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ దోపిడి దొంగల ముఠాను తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు తెలంగాణ ప్రజల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కౌసల్య కాలనీలో

# అధికార పార్టీ కార్పొరేటర్ ఆగడాలు

- జీవో 59తో 726 గజాల ప్రభుత్వ స్థలానికి అక్రమ రిజిస్ట్రేషన్.? - ప్రభుత్వ స్థలం సర్వేచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బాచుపల్లి రెవెన్యూ అధికారులకు బీజేపీ నాయకుల ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 319, కౌసల్య కాలనీ, బాచుపల్లి ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ కార్పొరేటర్ 726 గజాల స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా జీవో 59 కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ నాయకులు బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎం.సీ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 319, కౌసల్య కాలనీ, బాచుపల్లి నందు ప్రభుత్వ భూమి 12 గుంటలు ఉందని, దీని విలువ రూ. 10 కోట్ల వరకు ఉంటుందని, ఈ ప్రభుత్వ భూమిని మాజీ సర్పంచ్, ప్రస్తుత కార్పొరేటర్గా ఉన్న ఇద్దరు ఆక్రమించుకుని వారి ఆధీనంలో ఉంచుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టామని, అనంతరం రెవెన్యూ అధికారులకు మెమరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అప్పటి ఎమ్మార్వో ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేయాలని (నెం. బి/426/2021 తేది. 06-07-2021), లేనియెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇద్దరు కార్పొరేటర్లకి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ స్థలంలో తేది. 09-07-2021 రోజున ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికార పార్టీ కార్పొరేటర్లు కావడంతో అధికార పార్టీ నేతలు బోర్డు తీసేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోలేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని గతంలో పలుమార్లు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ స్థానికంగా ఉన్న రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోకుండా, జీవో నెం. 59 ద్వారా 1400 పైచిలుకు గజాల స్థలంలో 726 గజాల స్థలం కార్పొరేటర్ ఆగం రాజు పేరు మీద 20683/ 2023 (1-8-22)సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింని ఆకుల సతీష్ ఆరోపించారు. ఈ విధంగా రోడ్డు పక్కనే ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి వినియోగిస్తున్న వారికి జీవో 59 ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఈ 12 గుంటలు ఉన్న స్థలంలో రిజిస్ట్రేషన్ 726 గజాలు చేయగా, మిగిలిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు కూడా ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదన్నారు. కావున విలువైన 12 గు%శీ%టల ప్రభుత్వ స్థలాన్ని అప్పనంగా కొట్టేస్తున్న అధికార పార్టీ కార్పొరేటర్లు, వీరికి సహకరించిన రెవెన్యూ, వెరిఫికేషన్ అధికారులపై విచారణ జరిపి, జీవో 59 ద్వారా నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేసిన రిజిస్ట్రేషన్ని రద్దు చేయాలని, మిగిలిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని, ప్రజాప్రతినిధులై ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వీరిపై తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, సెక్రెటరీ ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు సాయి రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు అశోక్ నాయక్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు ప్రసాద్ రాజు, కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ధర్పల్లిలో వంద పడకల ఆసుపత్రి

- శంకుస్థాపన చేసిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అన్నట్టుగా ముఖ్యమంత్రి కేసీఆర్ మన గురించి ఎన్నో కార్యక్రమాలు ఆలోచించి ఎంత భారమైన సరే ఖర్చుకు వెనకాడననీ చెప్తున్నారు. అందుకే మీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మా వెంటపడి వంద పడకల ఆసుపత్రి నిజాంబాద్ రూరల్ లో ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అయితే అది ఎక్కడ పెట్టాలని ఆలోచిస్తే తాను చదువుకున్న ఊరు కాబట్టి ముందుగా ఏదైనా ఊరుకు చెయ్యాలని వంద పడకల ఆసుపత్రిని బాజిరెడ్డి గోవర్ధన్ ధర్పల్లి లో పెట్టించాడుఅలాగే మా చిమనపల్లిలో ఆసుపత్రి ఏర్పాటు చేయాలని అడిగిన వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హరీష్ రావ్, రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ,దాదన్న గారి విట్టల్, జడ్పిటిసి సుమన రవి రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ పడవలో తిరగాలని ఆలోచన బాజిరెడ్డి గోవర్ధన్ ముందు నుంచి ఉండడం పట్టుబట్టి పడవను తీసుకొచ్చి మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేతిలో మీదుగా టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి పడవను ప్రారంభించి. తన చిన్ననాటి కోరిక తీర్చుకున్నాడు ఈ పడవలో 20 మంది ఎక్కి తిరిగే కెపాసిటీ ఉందని ఇక్కడికి వచ్చే ప్రతి యాత్రికుడు ఆనంద ఉత్సవాల మధ్య ఉండాలని ఆలోచనతో ఆయన ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తానని అన్నారు.

# ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేతుల మీదుగా వాడి బ్రిడ్జి నిర్మాణం



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఒక చెక్ డాం, బ్రిడ్జి నిర్మించడానికి తొమ్మిది కోట్లు కేటాయించిన బాజిరెడ్డి గోవర్ధన్.తన నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరాలు ఉన్నా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కి ధన్యవాదాలు అని ఆ గ్రామ సర్పంచ్ రోడ్ల భాగవ్వ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఏవైతే నా నియోజకవర్గాల ప్రజలకు అవసరాలు ఉన్నాయో వాటిని తీర్చే బాధ్యత నాది కాబట్టి తొమ్మిది కోట్లు కేటాయించి వాడి గ్రామస్తులకే కాకుండా మద్దూల్ తాండా నుండి గడుకోలు వెళ్లే దారిలో ఉన్న గ్రామ పంచాయతీలు ఉన్నాయి వాళ్లందరికీ లబ్ధి చేకూరేలాగా ఆ చుట్టుపక్కల ఉన్న వారి భూముల్లో నీళ్ల శాతం పెరగడానికి ఒక చెక్ డాం కూడా నిర్మించాడానికి శంకుస్థాపన చేశారు.వాడి గ్రామస్తులు తమ అభిమానం కొరకు బాజిరెడ్డి గోవర్ధన్ కు ఒక మేక పిల్లను బహుమానంగా ఇచ్చి గొంగలితో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రోడ్ల భాగవ, ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి, జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, ఐ డి సీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, వైస్ చైర్మన్ కల్లేడ నవీన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, ఎంపీటీసీ లక్ష్మి,పిఎసిఎస్ చైర్మన్ మేడారం రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల హనుమంత్ రెడ్డి, వాడే రోడ్ల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలంటే

# కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి

- రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కి పెరుగుతున్న ఆదరణ
- ఇంటింటి ప్రచారంలో జరిపేటి జైపాల్



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో గెలిపించి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి జరిపేటి జైపాల్ అన్నారు.శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను జరిపెట్టి జైపాల్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో తిరిగి ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు బిజెపి ప్రజాయాత్ర



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ గడప తట్టిన,ఏ అవ్వని అడిగినా గతంలో మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ చేసిన అభివృద్ధి,సేవే కనిపిస్తుందిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ ఉన్నారు.మనసు నిండా కాషాయ జెండా రంగు పునుముకొని ఒంటినిండా ప్రజా సేవ చెయ్యాలనే తపనతో బయలుదేరిన నన్ను ఆశీర్వదించగలని కోరారు. గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర శుక్రవారం చందానగర్ డివిజన్ తారా నగర్ మార్కెట్,చందానగర్ మెయిన్ రోడ్డు నుంచి బిజెపి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారంగా హామీలు నెరవేరుస్తూ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా చేపడుతునన్న అభివృద్ధి, సంక్షేమ,కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కొన్ని రోజుల్లోనే కెసిఆర్ ఇంటికి వెళ్లే సమయం ఆసన్నమైందన్నారు. అధ్యక్షులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేసి పేద ప్రజల ఆకాంక్షను తీరుస్తారని హామీ ఇచ్చారు. రాఘవేంద్రరావు, నవతారెడ్డి రామ్ రెడ్డి, నవతారెడ్డి,మల్లేష్ గౌడ్, శ్రీనివాస్,అర్జున్,రవి, అశోక్, బాబు,చారి,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థిగా రామిళ్ల రాధిక

- దిల్లీలో ఏఐసీసీ అగ్రనేతలను కలిసిన నేత - పార్టీ శ్రేణుల్లో జోరుగా సాగుతున్న చర్చ
- టిక్కెట్ ఖరారు తర్వాత భారీ చేరికలకు సన్నాహాలు - నియోజవకవర్గ సమస్యలపై పట్టు బిగిస్తున్న రాధిక
- క్యాడర్ బలోపేతంతో అధికార పార్టీ అభ్యర్థితో హెూరాహెూరీ





**చెన్నూరు (ప్రశ్న న్యూస్)** మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఊపందుకుంది. ఈ మేరకు హస్తం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సామాజిక సేవకురాలు, రామిళ్ల రాధిక బరిలోకి దిగనున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ లను శుక్రవారం రాధిక కలిశారు. ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరితో కలిసి ఖర్గేతో సమావేశమయ్యారు. చెన్నూరు నియోజకవర్గ టిక్కెట్ ను కాంగ్రెస్ తరపున ఆశిస్తున్నట్లు రాధిక తెలిపారు.

### తెలంగాణ నారీ శక్తికి నిదర్శనం

వందలాది ఉద్యమకారుల ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఉద్యమకారులకు, మహిళలకు గుర్తింపు, గౌరవం లేవని రాధిక అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే చెన్నూరు అసెంబ్లీ బరిలో నిలిచి స్త్రీ శక్తి సత్తా ఏంటో చూపిస్తానన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ బాల్క సుమన్ నియోజకవర్గంలో అరాచకాలను ఎండగడతానని, ఈ మేరకు బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడిస్తానన్నారు. ఇందుకోసం తనకు కావాల్సిన శక్తియుక్తులు అన్నీ ఉన్నాయని, ఈ టిక్కెట్ కు తాను అర్హురాలినేనన్నారు.

### చెన్నూరులో కాంగ్రెస్ మహిళా అభ్యర్థి కె.దేవకి దేవి

కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.దేవకి దేవి 1983, 1985 ఎన్నికల్లో చెన్నూర్ అసెంబ్లీకి పోటీ చేశారు. రెండు సార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు 1983లో సొత్కు సంజీవరావు, 1985 ఎన్నికల్లో బోడ జనార్ధన్ గెలిచారు. ఎన్టీఆర్ చరిష్మతో టీడీపీ విజయం సాధించింది. దేవకిదేవి 1983లో 35.98 శాతం ఓట్లు సాధించగా, 1985లో 31.30 శాతం ఓట్లు పొందారు.

### 20 ఏళ్లకు చెన్నూరులో కాంగ్రెస్ జోష్

చెన్నూరు అసెంబ్లీలో కాంగ్రెస్ చివరిసారిగా 2004లో జీ.వినోద్ రూపంలో గెలుపొందింది. మళ్లీ ఇన్నాళ్లకు 2023లో హస్తం పార్టీకి ఊపువస్తోంది. ఇందుకు కారణం రాజకీయాల్లో చురుగ్గా ఉండే రామిళ్ల రాధిక. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ బరిలో పోటీ చేసి, చెన్నూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసేందుకు సర్వం సిద్ధమైనట్లు రాధిక పేర్కొన్నారు.

# ఉదయం ఆకలికి చెల్లుచీటీ

-మరో గొప్ప మానవీయ సంక్షేమ పథకం

-పోషకాహారం లోపాన్ని అధిగమించడంలో బెస్ట్ స్కీమ్ ఇది

- విద్యార్థులతో కలిసి బ్రేక్ పాస్ట్ చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** ఇకపై ఉదయం ఆకలికి పేద విద్యార్థులకు చెల్లుచీటీ అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సాయి బాబా,విద్యార్థుల కలిసి బ్రేక్ పాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉదయం పూట ఆకలి తీర్చే గొప్ప పథకం సీఎం బ్రేక్ పాస్ట్ అని,ఈ పథకంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఇంత గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయనకు విద్యార్థుల తరుపున, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 73 ప్రభుత్వ పాఠశాలలో 22 వేల విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుందని తెలియచేసారు.దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం విద్యా వ్యవస్థలో సమూల మార్పు తెస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఒక పథకం అమలు చేసే ముందు ప్రజా కోణంలో ఆలోచిస్తారని,అందుకే అవి విజయవంతం అవుతున్నాయన్నారు.దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లోనూ మెరుగైన వైద్యం

**కామారెడ్డి** ప్రభుత్వాసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మారుమూల ప్రాంతాలలో సైతం చక్కటి వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలో 26 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రికి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కి.సి.ఆర్. వచ్చాక తెలంగాణా రాష్ట్రంలో వైద్య రంగం బలోపేతమయ్యిందని, పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలతో పటు, ప్రతి నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రి, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల, హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుతో పేదలకు వైద్యం చేరువయ్యిందని అన్నారు. ఇక్కడ నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వసుతాయన్నారు. బిచ్కుందలో ఇదివరకే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని తద్వరా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతున్నదని అన్నారు. .గత పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న వారే నేడు పోదాం పద ప్రభుయేత్వా దవాఖానకు అనేంత గొప్పగా ప్రభుయేత్వాసుపత్రులను తీర్చిదిద్దామని అన్నారు. నాడు ప్రభుత్వాసుపత్రులల్లో 30 శాతం ప్రసవాలు జరుగగా నేడు 76. 8 శాతం జరుగుచున్నాయని అన్నారు. నాడు 30 ప్రభుత్వ, 70 ప్రైవేట్ ఆసుపత్రులుండగా నేడు 76 ప్రభుయేత్వా, 24 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయని, ఇది కి.సి.ఆర్. దక్షతకు నిదర్శనమని అన్నారు. నాందేడ్ లో 40మంది పిల్లలు మూడురోజుల్లో పిట్టల్లా రాలిపోతున్నారని , డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రంలో సూదులు లేవు, మందులు లేవు, గోళీలు లేవని ఎద్దేవా చేశారు.కేంద్రం దేశంలో 157 మెడికల్ కళాశాలలు ఇవ్వగా తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేదని అయినా ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను మంజూరు చేశారని రాబోయే కాలంలో ఏటా 10 వేల మంది డాక్టర్లను దేశానికి అందించనున్నామని అన్నారు. కె .సి.ఆర్.నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అద్భుత ప్రగతి సాగిస్తున్నదని అన్నారు. మంచిగా పనిచేస్తూ ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ మునిసిపాలిటీ,వైద్య రంగం, పరిశ్రమల రంగం, ఐ.టి. తదితర రంగాలలో కేంద్రం ఢిల్లీలో లో అవార్డులు ఇచ్చి గాలిలో తిడుతున్నారని అన్నారు. సేతనికంగా ఉండే .కె సి.ఆర్. కు తెలంగాణ పట్ల ఉన్న అవగాహన, టూరిస్ట్ నాయకులకు ఉండదని, పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. ఈ రోజే సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం రాష్ట్రమంతటా ప్రారంభించామని, 20 లక్షల మంది పేద విద్యార్థులకు ఏంటో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషద్ చైర్ పర్సన్ డఫెదర్ శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఏం.పి. బీబీపాటిల్, శాసనసభ్యులు హనుమంతు షిండే, వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పోలీస్ గజరాజు ఘీంకారం

- డీజీపీ పదవిని వదులుకుని సాహసం చేస్తున్న పోలీస్ బాస్
- అంబేద్కర్ సచివాలయంలో బీఎస్పీ సీఎం సీటు కోసం కృషి
- ప్రగతి భవన్ లోనూ పాగా వేసేందుకు నీలి జెండా శ్రేణుల పోరాటం





**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** బీఎస్పీ పార్టీలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరే నాటికే ఏడీజీపీ హెూదాలో గురుకులాల కార్యదర్శిగా కొనసాగారు. ఏడీజీ అంటే అదనపు డీజీపీ. అందరి అధికారుల్లాగే సర్వీసులో ఉన్నాం కదా, కీలకమైన ర్యాంకులో కొనసాగుతున్నాం కదా. మనకెందుకు లే రాజకీయాలు అనుకునేవారు. ఏడీజీ హెూదాలో రాష్ట్రంలో పోలీస్ అధికారాన్ని హాయిగా అనుభవించొచ్చు కదా అని అనుకోని వారుండరూ. కానీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలా అనుకోలేదు.

### 6 ఏళ్ల పోలీస్ రాజభోగం త్యాగం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉవ్వెత్తున ఉద్యమం ఎగసింది. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆశించిన మేర ప్రభుత్వం నడుచుకోవట్లేదు. పేదల పక్షాన నడవట్లేదు. ప్రాణాలను పణంగా పెట్టిన యువత, ఉద్యమం కోసం జీవితాలనే త్యాగం చేసిన అమరుల ఆశయాలను నెరవేర్చడంలో అప్పటి టీఆర్ఎస్, నేటి బీఆర్ఎస్ చేస్తున్న అన్యాయ విధానాలను పోలీస్ అధికారిగా ఉంటూ ఎదిరించలేం అని భావించారు. త్వరలోనే తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, డీజీపీ పదవిలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తప్పక ఒదిగిపోయేవారే. అయినప్పటికీ మరో 6 ఏళ్ల సర్వీస్ మిగిలి ఉండగానే రెండున్నర నుంచి 3 లక్షల జీతం, ఐపీఎస్ ర్యాంకుకు, పోలీస్ కొలువుకు ప్రజల కోసం గుడ్ బై చెప్పడం సాహసమే.

### తుంగలో తొక్కిన దళిత సీఎం హామీ

సీఎం కేసీఆర్, ఎన్నికల్లో, ఉద్యమ సమయంలో అనేకసార్లు దళిత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లు గడిచినా ఒక్కసారి కూడా దళితులను పాలనా పీఠంపై కూర్చోబెట్టలేదు. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలు దళిత ముఖ్యమంత్రి పదవి అడగకూడదనే కేసీఆర్ అనేక ఎత్తుగడులను వేశారు. మరోసారి తెలంగాణ ప్రజలను మోసగించే ప్రయత్నానికి ఒడిగట్టారు.

1. అంబేద్కర్ సచివాలయం
2. అంబేద్కర్ విగ్రహం
3. డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ - తెలంగాణ డీజీపీ (సర్వీసులో ఉండి ఉంటే)
4. దళిత బంధు
5. గిరిజన బంధు
6. బీసీ బంధు

### దళిత ముఖ్యమంత్రి ఏమాయే

తెలంగాణలో దళితుడే ముఖ్యమంత్రిగా ఉంటే తప్పకుండా అన్ని వర్గాల పేదలతో పాటే అగ్రవర్ణ పేదలకు న్యాయం జరిగే రీతిలో వెలమ బంధు, రెడ్డి బంధు లాంటి సంక్షేమ పథకాలతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమాజిక మార్పునకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.

### రాజకీయ సాధికారత లేని కులం, ఉన్నా లేకున్నా ఒక్కటే

ఏ కులం అభివృద్ధి చెందాలన్నా, ఏ జాతి సంక్షేమంలో విరాజిల్లాలన్నా అందుకు రాజకీయ సాధికారత ఒక్కటే పరిష్కారం అన్న సూత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కు బాగా అర్థమైంది.

అందుకే రాచరికపు మర్యాదలు అందే ఉన్నత పోలీస్ కొలువును వదిలిపెట్టి, ప్రజలకు సమాజిక న్యాయమే ధ్యేయంగా పయనిస్తున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్యం అందక అశా కార్యకర్త మృతి



**తాడేపల్లి** తాడేపల్లి ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ విధులు నిర్వర్తిస్తూ రేపుడి కృపమ్మ (37) అనే ఆశా వర్కర్ మృతి చెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది.

కృపమ్మ గేట్ వద్ద విధుల్లో ఉండగా ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. వైద్యులు పరిశీలించి ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. దారిలోనే కృపమ్మ మృతిచెందింది. ఆరోగ్య కేంద్రం లో ఆశా వర్కర్ కు సరైన వైద్యం వెను వెంటనే అందితే బ్రతికే అవకాశం ఉండేది. సరైన వైద్యం అందక మృతి చెందటం బాధాకరం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మృతురాలి భర్త కు పక్షవాతం రాగా , ఇద్దరూ పిల్లలున్నారు. కృపమ్మ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆశా వర్క ర్లు , స్థానిక ప్రజలు డిమాండ్

## బాంబుల వర్షంతో దద్దరిల్లిన సిరియా-100 మందికిపైగా మృతి

**సిరియా :** బాంబుల వర్షంతో సిరియా దద్దరిల్లింది. హోమ్స్ ప్రావిన్స్ లోని మిలటరీ అకాడమీ పై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 125 మంది తీవ్రంగా గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గురువారం హోమ్స్ ప్రావిన్స్‌లో సైనిక కళాశాల స్నాతకోత్సవం జరుగుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో మిలటరీ సిబ్బంది సహా వారి కుటుంబ సభ్యులు, సాధారణ పౌరులు కూడా ఉన్నారు.కార్యక్రమంలో ఆదేశ రక్షణ మంత్రి కూడా పాల్గొన్నారు. అయితే ఆయన వెళ్లిపోయిన కొద్ది నిమిషాల్లోనే ఈ దాడి జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మిలటరీ అకాడమీని లక్ష్యంగా చేసుకొని ఈ దాడి జరిగినట్లు సిరియా మిలటరీ పేర్కొన్నట్లు పేర్కొంది. కార్యక్రమం ముగింపు సమయంలో ఆ ప్రాంతంలో డ్రోన్లు బాంబులను జారవిడిచాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా భయంకరంగా మారిపోయింది. ఎక్కడ చూసినా రక్తం మడుగుల్లో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి కనిపిస్తున్నాయి. వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు ఘటనలో గాయపడిన వారిని వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు తరలించారు.కాగా, సిరియాలో గత 12 ఏళ్లుగా అంతర్యుద్ధం జరుగుతున్నప్పటికీ డ్రోన్లతో బాంబు దాడులు చేయడం గతంలో ఎన్నడూ చోటుచేసుకోలేదు. సాయుధ డ్రోన్లు రంగ ప్రవేశం చేయడంతో ఆందోళన నెలకొంది. ఇవి ఎక్కడ నుంచి వచ్చాయన్నది ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనకు ఇప్పటి వరకూ ఎవరూ బాధ్యత వహించలేదు.

# కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అద్వితీయమైన అభివృద్ది

- ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన అగ్నిమాపక కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వర్చువల్ గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడారు.బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫైర్ స్టేషన్ వాళ్ళు ఏర్పాటు చేసిన బుక్ లో సందేశం రాయమంటే..'ఫైర్ స్టేషన్ అవసరం రావొద్దు..ఒకవేళ వస్తె అత్యంత మెరుగైన సేవలు అందించాలని' రాసినట్టు తెలిపారు.సీఎం కేసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అద్వితీయమైన అభివృద్ది జరిగిందన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 20 సబ్ స్టేషన్లు,1000 వెయ్యి కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, గోదాములు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నిర్మించుకున్నమని అన్నారు. కేసిఆర్ గారు తనపై చూపించే ప్రేమను బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నానని,తన స్వార్థానికి వాడుకోవట్లేదనీ అన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని కేసిఆర్ ను,తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై ఎన్నికల జిమ్మిక్కులు

### ప్రతిపక్షాలకు ఛాన్స్ లేకుండా

రైతులు, యువతతో పాటు మహిళలపై దృష్టి సారించి వారిని ఆకట్టుకునేలా మేనిఫెస్టో తయారి తుదిరూపులో గులాబీ బాస్ నిమగ్నమయ్యారు. మ్యానిఫెస్టోలో ప్రకటించే హామీలకు ఎంత ఖర్చువుతుందనే అంశాలపై సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పలు వర్గాలకు చెందిన నిపుణులతో చర్చిస్తూనే సాధ్యాసాధ్యాలపై లెక్కలు రెడీ చేస్తున్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలను మరింత పెంచడంతోపాటు కొత్తగా నాలుగదు స్కీముల ప్రకటనకు కసరత్తు కొనసాగుతోందని సమాచారం. వృద్ధాప్య, వితంతు పింఛన్లను మరో రూ.1000 పెంచే అవకాశం ఉంది. రైతు పింఛన్, మహిళలకు మహిళా పింఛన్, గ్యాస్ సబ్సిడీ పెంచే దిశగా ప్రకటన ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

### సంచలన నిర్ణయాల దిశగా

పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పన్ను వాటా వ్యాట్‌ను కొంత సడలించే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.రైతులకు ఉచితంగా ఎరువులు అందించడం, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుదల, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెంపుదల తదితర అనేక పథకాలు ఉన్నట్లు తెలిసింది. రైతుబంధు సాయం ఎకరానికి మరో రూ.1000 పెంచడంతోపాటు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని రూ.1.25లక్షలకు పెంపు పైనా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు తమ వద్ద బ్రహ్మాండమైన పథకాలున్నాయని చెప్పిన బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ అన్నరది అన్నట్లుగా రెడీ అవుతున్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో కసరత్తు దాదాపు పూర్తైనట్లు సమాచారం. ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా పథకాల బ్రహ్మాస్త్రం ప్రయోగించి ఇక ప్రజల్లోకి వెళ్లాలని సీఎం కేసీఆర్ సిద్ధమవుతున్నారు.

# నేతలంతా గ్రామాలకు వెళ్లి ప్రచారం చేయాలి

### మోదీ నేతృత్వంలో అగ్రస్థానంలో నిలిచిన దేశం

ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశం అగ్రగామిగా నిలిచిందని నడ్డా తెలిపారు. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం భారత్‌లో 13 కోట్ల మంది పేదరికాన్ని జయించారని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణను ఎందుకు అభివృద్ధి చేయలేదని నడ్డా ప్రశ్నించారు. పీఎం అవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇళ్లను కేంద్రం నిర్మించిందని, మరి తెలంగాణలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారా? అని నిలదీశారు. ఉజ్వల పథకం కింద సిలిండర్‌కి రూ.300 సబ్సిడీ ప్రకటించామని, దీంతో 9.50 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని నడ్డా వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది రైతుల అకౌంట్‌లో కేంద్రం డబ్బులు జమ చేస్తోందని, ఇందులో 38.50 లక్షల మంది తెలంగాణ రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణకు మోడీ ఇచ్చిన ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులు, కార్యకర్తలను కోరారు.

### తెలంగాణలో బీజేపీ గెలవాలి

తెలంగాణలో బీజేపీ గెలవాలని, మరోసారి కేంద్రంలోనూ అధికారంలోకి తీసుకురావాలని నడ్డా దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో రోడ్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని నడ్డా సూచించారు. తొమ్మిదేండ్లలో రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్టని సీఎం కేసీఆర్ ను గద్దె దించాల్సిన అవసరం ఉందని నడ్డా ముఖ్య నేతలకు సూచనలు చేశారు. తెలంగాణ ముఖ్య నేతలతో పాటు ఎన్నికల కోసం నియమించిన కేంద్ర కమిటీ సభ్యులూ హాజరయ్యారు.

### నడ్డాతో ప్రత్యేకంగా సమావేశం అయిన కోమటిరెడ్డి, విజయశాంతి

బీజేపీలో రెబల్ లీడర్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. ఘట్ కేసర్ లో వీబీఐటీ కాలేజీలో నడ్డాను ఇరువురు నేతలు కలిశారు. కాగా నడ్డా వారితో విడివిడిగా భేటీ అయ్యారు. కొద్ది రోజులుగా పలువురు సీనియర్లు తమకు ప్రియారిటీ దక్కడంలేదని పార్టీ యాక్టివిటీకి అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. ఇటీవల ప్రధాని మోడీ సభలకు, రాష్ట్ర పదాధికారుల సమావేశానికి సైతం వారు గైర్హాజరయ్యారు. తమ సమస్యలను పార్టీ హైకమాండ్ కు చెప్పుకుని అక్కడే తేల్చుకుంటామని వారు భావించారు. కాగా, వీబీఐటీలో నిర్వహిస్తున్న పార్టీ కౌన్సిల్ మీటింగ్‌కు హాజరై వారు నడ్డాను కలవడం ఆసక్తికరంగా మారింది. దీంతో వారు ఎలాంటి అంశాలపై చర్చించారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# అధికారంలో ఉంటే గులాం చేయాలా.?

పుట్టిన రోజు సందర్భంగా హోంమంత్రి ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వెళ్లారు. ఆలింగనం చేసుకుని విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బొకే ఇవ్వమని చేయి చాపారు. అయితే బొకే ఇవ్వడం క్షణం ఆలస్యం కావడంతో సహనం కోల్పోయిన మహమూద్ అలీ పక్కనే ఉన్న గన్‌మెన్ చెంపపై కొట్టారు.

### సర్ది చెప్పిన తలసాని

ఆగ్రహంతో ఊగిపోయిన మహమూద్ అలీని చూసిన తలసాని ఈ అంశం తన మెడకు చుట్టుకుంటుందేమో అని భావించారు. వెంటనే మహమూద్ అలీని శాంతిపంజేసే ప్రయత్నం చేశారు. చిన్న విషయం వదిలేయండా అందరి ముందు బాగుండదని సర్ది చెప్పారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### మొన్న ఎమ్మెల్యేనే కొట్టిన మంత్రి 'ఎర్రబెల్లి'

రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట మండలంలో ఒక శంకుస్థాపన చేయడానికి వెళ్లిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అక్కడే ఉన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను అందరూ చూస్తుండగానే తలపై కొట్టాడు. ఈ ఊహించని సంఘటనకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటుగా ప్రజలు కూడా షాక్ అయ్యారు. ఎర్రబెల్లి గురించి అందరూ మాట్లాడుకుంటుండగానే, తాజాగా మహమూద్ అలీ అయితే ఏకంగా గన్‌మెన్‌పై చేయి చేసుకోవడం వివాదాస్పదమైంది. అధికారంలో ఉంటే ఏం చేసినా చెల్లుతుందని, ప్రభుత్వ ఉద్యోగులు తమకు గులాం చేయాలి అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ మంత్రి సహచర ఎమ్మెల్యే అని చూడకపోవడం, మరో మంత్రి తన శాఖ పరిధిలో పనిచేసే గన్‌మెన్‌పై చేయి చేసుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# బెయిల్, కస్టడీ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

నోటీసులిచ్చామని ఆడిటర్ వెంకటేశ్వర్లే స్కిల్ కార్పొరేషన్‌కి ఆడిటర్ గా పనిచేశారన్నారు. స్కిల్ కార్పొరేషన్ తో పాటూ టీడీపీకి కూడా వెంకటేశ్వర్లే ఆడిటర్ అన్నారు. టీడీపీకి, స్కిల్ కార్పొరేషన్‌కి ఒక్కరే ఆడిటర్ కావడంతో నిధులు దారి మళ్లింపు వ్యవహారం బయటపడకుండా మేనేజ్ చేశారని వాదించారు. చంద్రబాబుకి ఈ కేసులో సెక్షన్ 409 వర్తిస్తుందని చంద్రబాబు కుట్రపూరిత నేరానికి పాల్పడ్డారన్నారు. సీఎం హోదాని అడ్డు పెట్టుకుని డొల్ల కంపెనీల ద్వారా టీడీపీ ఖాతాకి నిధులు మళ్లించారని జీవో నంబర్ 4 ని అడ్డం పెట్టుకుని నిధులు తీసుకున్నారన్నారు. చంద్రబాబుకి బెయిల్ ఇవ్వొద్దని కోరారు.ఆ తర్వాత సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. స్కిల్ కుంభకోణంకేసు దర్యాప్తు కీలక దశలో ఉందన్నారు ఏఏజీ సుధాకర్ రెడ్డి. చంద్రబాబు గత రెండు రోజుల కస్టడీలో సిఐడికి సహకరించలేదని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులోనే చంద్రబాబుని మరోసారి ప్రశ్నించడానికి అవకాశమివ్వాలని కోరారు.

చంద్రబాబుని కనీసం మూడు రోజుల కస్టడీకి ఇవ్వాలని చంద్రబాబుని విచారణ చేస్తేనే కొంతవరకైనా నిజం బయటకి వస్తుంది అన్నారు. చంద్రబాబు ఎన్నికల కమీషన్ కి సమర్పించిన ఐటి రిటర్న్‌ని మాత్రమే డౌన్ లోడ్ చేశామని బ్యాంకర్ల నుంచి ఎక్కడా తీసుకోలేదన్నారు. బ్యాంకర్ల నుంచి వివరాలు సేకరించామని చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలలో నిజం లేదన్నారు. చంద్రబాబు ఆదాయన పన్ను వివరాలు కూడా తీసుకుంటున్నామన్నారు. కొన్ని బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకోవాల్సి ఉందని సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలని కోరారు ఇప్పటికే ఒకసారి చంద్రబాబును పోలీసు కస్టడీకి ఇచ్చారని రెండోసారి ఇవ్వాల్సిన అవసరం లేదని చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదించారు. రూల్ 25కి క్రిమినల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్‌కు విరుద్ధమని కేసు డైరీ లేకుండా జ్యుడిషియల్ రిమాండ్‌కు ఇవ్వకూడదన్నారు దూబే. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు.

# పొట్టిపాడు టోల్ గేట్ దగ్గర ఉద్రిక్తత

**విజయవాడ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అమరావతి నుంచి రాజమండ్రి బయలుదేరారు. అయితే , లోకేష్ని కలిసేందుకు వెళ్తున్న కార్యకర్తల వాహనాలపై పోలీసులు ఆంక్షలు విధించారు.

లోకేష్ వెంట నేతలు, కార్యకర్తలు వెళ్లకుండా అడ్డుకున్నారు. పొట్టిపాడు టోల్గేట్ వద్ద మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర వాహనాలను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు తెదేపా నేతలకు మధ్య వాగ్వివాదం జరిగింది. పొట్టిపాడు టోల్ ప్లాజా వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# కన్నీటితో బీఆర్ఎస్‌కు గుడ్ బై

జాబితాను విడుదల చేసిన కేసీఆర్ తన సిట్టింగ్ స్థానాన్ని మార్చడంతో ఆమె అప్పటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనకు ఈసారి టికెట్ ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో మహిళలకు గౌరవం లేదని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినప్పటికీ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఖచ్చితంగా పోటీ చేస్తానని చెప్పారు. అయితే ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతానన్న విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. అయితే రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ ఇటీవలె కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె కూడా కాంగ్రెస్‌లో చేరుతారని ఇప్పటికే జోరుగా ప్రచారం సాగినప్పటికీ ఇంకా ఏ విషయం ఖరారు కాలేదు. అయితే రాజీనామా సందర్భంగా రేఖా నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తానేం తప్పు చేశానని టికెట్ ఇవ్వలేదని బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. తాను ఏమైనా స్కామ్‌లు చేశానా అని నిలదీశారు. ఫ్రెండ్ అనే కారణంతోనే తనకు టికెట్ ఇవ్వకుండా ఖానాపూర్ స్థానాన్ని జాన్సన్ నాయక్‌కు కేటాయించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె బీఆర్ఎస్‌కు సవాల్ విసిరారు. ఖానాపూర్ నుంచి జాన్సన్ నాయక్ ఎలా గెలుస్తాడో చూస్తా అంటూ సవాల్ చేశారు.అయితే ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 115 నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ అందులో ఖానాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రేఖా నాయక్‌కు మొండి చేయి చూపించింది. ఆ స్థానంలో జాన్సన్ నాయక్ పేరును ప్రకటించింది. దీంతో అప్పటి నుంచి రేఖా నాయక్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఇక ఇటీవలి జాబితాలో మరోసారి టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిలో బీఆర్ఎస్ పార్టీ పడింది. ఈ క్రమంలోనే గురువారం 4 నామినేటెడ్ పోస్టులను ప్రకటించింది. ఈసారి సీటు దక్కకుండా తీవ్ర అసంతృప్తితో ఉన్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలతోపాటు ఉప్పల వెంకటేష్ గుప్తా, నందికంటి శ్రీధర్‌లను నామినేట్ పదవులు వరించాయి. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ పదవి దక్కింది. ఇక స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు రైతుబంధు కమిటీ ఛైర్మన్ పదవి మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్‌గా ఉప్పల వెంకటేష్ గుప్తా ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తాజాగా బీఆర్ఎస్‌లో చేరిన నందికంటి శ్రీధర్‌కు పదవులు లభించాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

# 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇండియా వ్యూహాలు

భేటీకి అవసరమైన ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది.

### మర్యాదపూర్వకంగానే కలిశా - శరద్ పవార్

పవార్‌తో భేటీకి సంబంధించిన ఫొటోలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రజల గొంతుకను పెంచేందుకు రాహుల్ గాంధీతో కలిసి శరద్ పవార్‌తో సమావేశమైనట్లు ఖర్గే వెల్లడించారు. ఏ ఛాలెంజ్‌కైనా తాము సిద్ధమేనన్న ఆయన, జుడేగా భారత్– జీతేగా ఇండియా అంటూ ట్వీట్ చేశారు. శరద్ పవార్ సైతం ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను షేర్ చేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ, ఎన్సీపీ ఎమ్మెల్యే జితేంద్ర అవద్, కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యుడు గుర్‌దీప్ సపాల్ పాల్గొన్నారని తెలిపారు.

### ఇప్పటికే మూడు సార్లు సమావేశం

ఇప్పటికే కూటమిలోని పార్టీలన్నీ మూడు సార్లు సమావేశమయ్యాయి. పట్నా, బెంగళూరులో జరిగిన భేటీకి 26 పార్టీల నేతలు హాజరు కాగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1న ముంబయి వేదికగా జరిగిన భేటీకి 28 పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరైన విషయం తెలిసిందే. అంతేకాకుండా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంతవరకు కలిసికట్టుగా పోటీచేయాలని తీర్మానం చేశారు. ఈ నెలాఖరు నాటికి సీట్ల సర్దుబాటు అంశాన్ని కొలిక్కి తెచ్చేలా 14మందితో సమన్వయ కమిటీని సైతం ఏర్పాటు చేశారు.

### కులగణన చేపట్టాల్సిందే - ఖర్గే

మరోవైపు వెనకబడిన తరగతుల గణన చేపట్టాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. తద్వారా ఆ వర్గాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడంతోపాటు వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవచ్చన్నారు. కులగణన పేరుతో దేశ విభజనకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందంటూ ప్రధాని మోడీ చేసిన ఆరోపణలను ఖర్గే ఖండించారు. దేశ ప్రజలకు అన్ని విషయాలపై అవగాహన ఉందని, 2024 ఎన్నికల్లో ఇటువంటి ఆటలు సాగవని ఖర్గే హెచ్చరించారు. ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఖర్గే మరోసారి ఆరోపించారు. ప్రజలను హింసించడమే బీజేపీ గ్యారంటీ అన్న ఆయన, కాంగ్రెస్ మాత్రం ఉద్యోగాలను సృష్టించే హామీలు ఇస్తుందన్నారు. ప్రధాని మోడీ వివిధ రాష్ట్రాల పర్యటనలను ఆపేసి మణిపూర్ పర్యటన చేయాలంటూ చురకలంటించారు. ఆరు నెలలుగా ఆ రాష్ట్రం అట్టుడుకిపోతున్నా మోడీ మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అక్కడకు వెళ్లే ధైర్యం మోడీ ఎందుకు చేయడం లేదన్నారు.

# సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం

పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వెస్ట్ మారేడుపల్లి బడిలో మంత్రి కేటీఆర్, ఉప్పల్‌లో హోంమంత్రి మహమూద్ అలీ... ఇలా 119 నియోజకవర్గాల్లో 27,147 పాఠశాలల్లో మంత్రులు, బీఆర్ఎస్ లీడర్లు పాల్గొని విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించారు. ఈ పథకంతో 23 లక్షల మంది విద్యార్థులకు కడుపు నిండా ఫుడ్ లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. బడి ప్రారంభానికి ఓ అరగంట ముందు అల్పాహారం అందించనున్నారు. ఈ అల్పాహార పథక నిర్వహణ ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే వారికే అప్పగించారు. అయితే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో మాత్రం అక్షయపాత్ర ద్వారా బ్రేక్‌ఫాస్ట్ పిల్లలకు పెట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్షయపాత్ర సంస్థ సేవలు అందించనుంది.

### ఎన్నికల కోసమేనా..

ఇదిలా ఉంటే విపక్షాలు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఎన్నికల పథకంగా అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందనే ఉద్దేశంతోనే హడావుడిగా పథకం ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. పేదల ఓట్లు కొల్లగొట్టేందుకు సీఎం కేసీఆరో వేసిన ఎత్తుగడగా అభివర్ణిస్తున్నారు. వృద్ధులను పింఛన్ల పేరుతో, రైతులను రైతుబంధు, రైతుబీమా పేరుతో తన బుట్టలో వేసుకున్నట్లు పేద, మధ్య తరగతి పిల్లల తల్లిదండ్రుల ఓట్ల కోసమే సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను ఇంత ఫాస్ట్‌గా ప్రారంభించారని ఆరోపిస్తున్నారు.

# చంద్రబాబు భద్రతపై ఆందోళన ఉంది

ఉన్నారు' అని నారా లోకేష్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ – జనసేన కలిసి సంయుక్తంగా కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేస్తామని, కమిటీ సూచనలతో ముందుకెళ్తామని తెలిపారు. "ఏపీలోని 175 స్థానాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తాం.

గడప గడపకు 'బాబుతో నేను' కార్యక్రమం చేపడతాం. చంద్రబాబు నాయుడికి జరిగిన అన్యాయాన్ని ఇంటింటికీ వెళ్లి వివరిస్తాం. పార్టీలో అంతర్గతంగా, జనసేనతో కలిసి చర్చించి పాదయాత్ర, ఇతర కార్యక్రమాలపై నిర్ణయం తీసుకుంటాం" అని లోకేష్ తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట రూ. 3000 కోట్ల అవినీతి జరిగిందని వైసీపీ నేతలు చెప్పారని, తర్వాత రూ. 300 కోట్ల అవినీతి జరిగిందని చెబుతున్నారని లోకేష్ అన్నారు. కేవలం కక్ష సాధింపుతోనే చంద్రబాబును రిమాండ్‌కు పంపారని మండిపడ్డారు. వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌కు పంపారని ఆరోపించారు. 'అవినీతిని ప్రశ్నించినందుకే మా పార్టీ (టీడీపీ) అధినేతను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరంపై మాట్లాడినందుకే రిమాండ్‌కు పంపారు. వైసీపీ ప్రభుత్వ తప్పులు బయటపెట్టినందుకే ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రజల తరఫున పోరాడుతున్నందుకే దొంగ కేసు పెట్టారు' అని నారా లోకేష్ ఆరోపించారు. ఈ కక్ష సాధింపు ధోరణి వల్ల అనేక పరిశ్రమలు ఏపీ నుంచి పక్క రాష్ట్రానికి తరలి వెళ్తున్నాయని విమర్శించారు.

### జైల్లో ఉంచినా ఆయన అధైర్యపడలేదు

'చంద్రబాబు ఏనాడూ తప్పు చేయరు. జైల్లో ఉంచినా ఆయన అధైర్యపడలేదు. పోరాటం ఆపవద్దు శాంతియుతంగా పోరాడాలని మాతో చెప్పారు. న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ, మా వైపే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. న్యాయ పోరాటం కొనసాగిస్తాం' అని లోకేష్ అన్నారు. 'మా కుటుంబం మొత్తాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం రోడ్డుపైకి తెచ్చింది. మేము నమ్ముకున్న సిద్ధాంతాల కోసం పోరాడుతాం. ఢిల్లీలో రాష్ట్రపతిని, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లను కలిసి ఏపీలో జరుగుతున్న పరిస్థితి వివరించాం. అందరూ ఒకటే మాట చెప్తున్నారు చంద్రబాబు తప్పు చేసే వ్యక్తి కాదని, కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని నాకు భరోసా ఇచ్చారు' అని లోకేష్ తెలిపారు. నేడు రాత్రి 7 గంటలకు కొవ్వొత్తులు, మొబైల్ ఫ్లాష్‌లైట్లతో సంఘీభావం తెలపాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు లోకేష్ పిలుపునిచ్చారు.

# ఓవర్ టూ ఢిల్లీ

సంఘం ఈ ఐదు రాష్ట్రాలకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి షెడ్యూల్ ప్రకటించవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 8 నుంచి 10 లోపు ఎన్నికల ప్రకటన వెలువరించవచ్చని నేషనల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది. అయితే కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల ద్వారా ఈ సమాచారం లీక్ అయినట్లు తెలుస్తోంది. నవంబర్ మధ్య నుంచి డిసెంబర్ తొలి వారం లోపు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు సమాచారం. అయితే కేంద్ర ఎన్నికల సంఘం రెండు విడతల్లో ఈ ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తుండగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం రెండు విడతల్లో శాసనసభ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.ఇక 5 రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసి డిసెంబర్ 2 వ వారంలో ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెలువరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. డిసెంబర్ 10 నుంచి 15 మధ్య ఐదు రాష్ట్రాల్లో పోలైన ఓట్లు లెక్కించి విజేతలను ప్రకటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల్లో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు.. ఇటీవల 3 రోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీలు, అధికారులతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించింది. మరోవైపు మరోసారి ఐదు రాష్ట్రాల ఎన్నికల అధికారులతో శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

అనంతరం ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయవచ్చని సంబంధిత వర్గాల సమాచారం. ఈ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో మిజోరాం శాసనసభ పదవీ కాలం ఈ డిసెంబర్ 17 తో ముగియనుంది. ఇక వచ్చే ఏడాది జనవరి 3 న ఛత్తీస్‌గఢ్, 6 వ తేదీన మధ్యప్రదేశ్, 14 వ తేదీన రాజస్థాన్, 16 వ తేదీన తెలంగాణ అసెంబ్లీల గడువు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించి.. ఫలితాలు ప్రకటించాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది.

# ముహమ్మదీకి నోబుల్ బహుమతి

**న్యూఢిల్లీ :** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు. ఇరాన్ మానవహక్కుల కార్యకర్త నర్గేస్ మొహమ్మదీకి నోబెల్ శాంతి బహుమతి లభించింది. తన దేశంలో మహిళలపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా ఆమె పోరాడారు. ప్రస్తుతం ఆమె జైలులో ఉన్నారు. మహిళా హక్కుల కోసం నినదించిన నర్గేస్ మొహమ్మదీకి 2023 సంవత్సరానికి గానూ శాంతి బహుమతి ఇచ్చారు.నర్గేస్ పోరాటం చాలా కష్టంతో కూడుకున్నదని, ఆమెను 13 సార్లు అరెస్ట్ చేశారు, ఐదుసార్లు దోషిగా నిర్ధారించారు. మొత్తం 31 ఏళ్ల జైలు శిక్ష, 154 కొరడా దెబ్బలు విధించారని నోబెల్ ప్రైజ్ కమిటీ తన సందేశంలో పేర్కొంది. ప్రస్తుతం ఆమె ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో ఎవిన్ జైలులో అనేక నేరాలకు శిక్షలను అనుభవిస్తున్నారు.నర్గేస్ మొహమ్మదీ ఇరాన్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 1990 నుంచి ఆమె యాక్టివిస్ట్ గా ఉంది. ఫిజిక్స్ విద్యార్థిగా ఆమె సమానత్వం, మహిళల హక్కుల కోసం నినదించారు. జీవించే హక్కు కోసం పోరాడారు. మహిళల హక్కులు, భావప్రకటన స్వేచ్ఛ, ఫ్రీడమ్ రైట్ ఇలా హక్కుల కోసం పోరాడారని కమిటీ వెల్లడించింది.గతేడాది హిజాబ్ సరిగా ధరించనందుకు అక్కడి మొరాలిటీ పోలీసులతో చేతిలో దెబ్బలు తిని మహ్సా అమిని అనే యువతి మరణించారు. ఇది ఇరాన్ వ్యాప్తంగా తీవ్ర ఉద్యమానికి కారణమైంది. ఈ ఉద్యమానికి నర్గేస్ మద్దతు ఇచ్చారు. కఠినమైన జైలు పరిస్థితుల నుంచి కూడా ఆమె బయటి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయగలిగారని, న్యూయార్క్ టైమ్స్ మహ్సా అమిని మరణ వార్షికోత్సవం సమయంలో వెలువరించిన కథనంలో పేర్కొంది.

# తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఆన్ లైన్ లో 2 లక్షలు, ఆఫ్ లైన్‌లో 5 లక్షల వైకుంఠ ద్వార దర్శన టికెట్లు**

**- డయల్ యువర్ ఈవోలో ఎవి.ధర్మారెడ్డి**

**తిరుమల** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రత, విశిష్టతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 25 మంది భక్తులతో ఫోన్‌లో మాట్లాడారు. వారు ఇచ్చిన సలహాలు, సూచనలు విన్నారు. ఇందులో నగరికి చెందిన ప్రకాష్ అనే భక్తుడు మాట్లాడుతూ, తిరుమలలోని మీడియా ప్రతినిధులు కొందరు రాజకీయ పరమైన ప్రశ్నలు అడుగుతున్న కారణంగా పలువురు రాజకీయ నాయకులు ఆధ్యాత్మిక క్షేత్రంలో రాజకీయ విమర్శలు చేయడం బాధాకరమన్నారు. అందుకు ఈవో స్పందిస్తూ, శ్రీవారి ఆలయ పవిత్రతను , వైభవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. మీడియా ప్రతినిధులు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే రాజకీయ ప్రముఖులను వారి ఆధ్యాత్మిక అనుభూతులను గురించి ప్రశ్నలు వేస్తే బాగుంటుందని సూచించారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరు టీటీడీకి సహకారం అందించాలని ఈవో కోరారు.

# 97 జగనన్నకు చెబుదాంకు 27 వినతులు

**అర్ సి పురం :** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని , నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజల అర్జీలకు అర్థవంతనీగా పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గం ఆర్ సి పురం మండల కేంద్రం ఎం పి డి ఓ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పలుప్రాంతాల నుండివచ్చిన వారినుండి వినతులను స్వీకరించి అక్కడే ఆన్ లో నమోదు చేసి పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, పోలీస్, గ్రామీణ నీటిపారుదల, ల్యాండ్ అండ్ సర్వే లకు ఒక్కొక్కటి , రెవెన్యూ 16, ఆర్ అండ్ బి 3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3 వినతులు అందాయనిజిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జెసి ఆదేశించారు.
అన్ని శాఖల అధికారులు ఆర్ సి పురం జెడ్పిటిసి డిల్లీరాణి, ఎంపిపి బ్రహ్మానంద రెడ్డి, తహశీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు ఎంపిడిఓ శ్రీనివాస్, జిల్లా స్థాయి , డివిజన్ , మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఉచిత వైద్యం

**నందికొట్కూర్ :** జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామ ప్రజలకు మెరుగన్న వైద్యం అందించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు మండలం ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి ఎంపీడీవో శోభారాణి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలను ప్రభుత్వం అధికారులను ప్రజాప్రతినిధులను ఏకం చేసి వైద్య సేవ అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామ ప్రజలకు అందించడము మరియు వైద్య సేవలు వినియోగించుకోవడనికి చక్కటి అవకాశమన్నారు.

ప్రజలకు పౌష్టిక ఆహారం గురించి కళ్లకు కట్టినట్టుఅవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టమన్నారు, గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులు తరలివచ్చి, వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం, రాష్ట్రంలో గతం ఎన్నడు లేదని వైద్య శిబిరానికి వచ్చిన శాతనకోట గ్రామ ప్రజలకు జగనన్న సంక్షేమాలను వివరిస్తూ వైఎస్ఆర్సిపి సేవలను కొనియాడారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలలో గుండె సంబంధిత పరీక్షలు, బీపి, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు ఇతర జనరల్ పరీక్షలు చేసి,వైద్య చికిత్స లతోపాటు, మెరుగైన వైద్యంకొరకుఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ కి రెఫర్ చేస్తున్నామన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రజలకు వైద్యం విద్యా ఆర్థికంగా ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే రాష్ట్రంలో మరోసారి జగనన్నకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే మరిన్ని మెరుగైన సేవలు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామం లో సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీడీఓ శోభరాణి, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, ఈ వో ఆర్ డీ సంజన్న,వై ఎ స్సార్సీపీ నాయకులు ఎల్ల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ అండ ఉంటే

# చర్యలు ఉండవా.?

- అక్రమాలకు కేరాఫ్ గా మల్లాపూర్ డివిజన్
- వార్డు కార్యాలయం వెనుకనే అక్రమ నిర్మాణం
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులు


కాప్రా సర్కిల్‌లో అక్రమాల దందా




పాత భవనాలకు కొత్తగా అనుమతులా.?

నాచారం (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. కూల్చివేసిన భవనాలకు కూడా లంచాలు ఇస్తే అనుమతులు ఇస్తున్నారు మన అవినీతి అధికారులు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం వెనకాని అక్రమ నిర్మాణం జరుగుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే ఎంతటి అవినీతికైనా దిగజారతారని ఈ భవనం నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై పత్రికల్లో కథనాలు వచ్చిన కాప్రా సర్కిల్ పరిధిలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించే ఓ ఉద్యోగి ఈ అక్రమ నిర్మాణానికి అండగా నిలిచారు. ముందుగానే ఈ అక్రమ నిర్మాణదారులతో వర్క్ ఇన్స్పెక్టర్ సెటిల్మెంట్ చేసుకొని మా బంధువులంటూ బుకాయింపులకు దిగాడు. దానికి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హస్తము ఉండడంతో ఇంకేముంది అక్రమ నిర్మాణం పై చర్యలకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్లో పనిచేసే ఉద్యోగి అండగా ఉండడంతో ముందుగానే టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసిన లంచాలు ఇచ్చి మచ్చిక చేసుకున్నారని ఈ భవనంకు గతంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించారు అయితే నిర్మాణం తర్వాత సెక్షన్ ఆఫీసర్ రామచందర్ భారీగా లంచాలు తీసుకొని అనుమతులు ఇచ్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### కూల్చి వేసిన భవనానికి అనుమతులు ఇచ్చిన సెక్షన్ ఆఫీసర్



కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు సెక్షన్ ఆఫీసర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయని విశేషమేమిటంటే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ అక్రమ నిర్మాణమును గతంలో మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కూల్చివేసిన ఈ అక్రమ నిర్మాణానికి సెక్షన్ ఆఫీసర్ రామచందర్ అక్రమ మార్గంలో అనుమతులు ఇప్పించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపిస్తే వాస్తవానికి వెలుగులోకి వస్తాయని ఇప్పుడు రెండంతస్తులకు అనుమతి తీసుకుని మూడు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ సైతం సై అనడంతో ఇక అడ్డు అదుపు లేదన్నట్లుగా నడుస్తుంది అధికారుల తీరు. స్థానికులు ఫిర్యాదు చేసిన ప్రస్తుత ఏసీపీ గిరిరాజ్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైన చర్యలు తీసుకుంటారో లేక లంచాలు తీసుకున్నాము కదా అని మౌనం వహిస్తారో లేచి చూడాలి.

## ప్రిగోజిన్ శరీరంలో గ్రనేడ్ అవశేషాలు..

### – వాగ్నర్ చీఫ్ మృతిపై తొలిసారి స్పందించిన పుతిన్

**న్యూ ఢిల్లీ :** ప్రిగోజిన్ మృతిపై పుతిన్ తాజాగా తొలిసారి స్పందించారు. ఆయన ప్రయాణిస్తున్న విమానంపై బయటి నుంచి ఎలాంటి దాడీ జరగలేదని స్పష్టం చేశారు. ప్రిగోజిన్‌తో పాటు ఆ విమాన ప్రమాదంలో చనిపోయిన వారి శరీరాల్లో గ్రనేడ్ అవశేషాలను గుర్తించినట్లు చెప్పారు. దీంతో వారు ప్రయాణిస్తున్న విమానంలో గ్రనేడ్ పేలి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. రష్యా పై తిరుగుబాటు చేసిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్ ఇటీవలే విమాన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. మాస్కో నుంచి సెయింట్ పీట్స్‌బర్గ్ వెళుతున్న ఒక ప్రైవేట్ విమానం మాస్కో ఉత్తర ప్రాంతంలోని ట్వీర్ రీజియన్‌లో కూలిపోయింది. ప్రమాదంలో ప్రిగోజిన్ సహా 10 మంది మరణించారు. అయితే, వాగ్నర్ చీఫ్ మరణం వెనుక రష్యా అధ్యక్షుడు పుతిన్ హస్తం ఉందని పలువురు అనుమానాలూ వ్యక్తం చేశారు. పుతిన్‌పై తిరగబడినందుకే ఆయన్ని అంతమొందించారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఘటన జరిగిన రెండు నెలల తర్వాత ఇటీవలే జరిగిన వార్షిక సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. 'ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానంపై బయట నుంచి ఎలాంటి దాడీ జరగలేదు. విమాన ప్రమాదానికి సంబంధించిన ఇన్వెస్టిగేటివ్ కమిటీ కొన్ని రోజుల క్రితం నాకు నివేదిక అందించింది. అందులో మృతి చెందిన వారి శరీరాల్లో హ్యాండ్ గ్రనేడ్ల శకలాలు కనుగొనబడ్డాయి. దీన్ని బట్టి చూస్తే విమానంలో గ్రనేడ్ పేలడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకొని ఉండొచ్చు' అని పుతిన్ పేర్కొన్నారు. ప్రిగోజిన్ తన జీవితంలో ఎన్నో తీవ్రమైన తప్పులు చేశాడని పుతిన్ వ్యాఖ్యానించారు. అయితే, అతడు తప్పులు చేసినప్పటికీ సరైన ఫలితాలను రాబట్టాడని మెచ్చుకున్నారు. ఇక ఇదే సందర్భంగా విమాన ప్రమాదంపై విచారణ జరుపుతున్న అధికారులపై పుతిన్ విమర్శలు గుప్పించారు. ప్రిగోజిన్ సహా ఇతరుల శరీరాలకు ఆల్కహాల్, డ్రగ్ టెస్టులు జరపకపోవడాన్ని తప్పుబట్టారు.

## రాష్ట్రంలో అల్లర్లకు తెలుగుదేశం పార్టీ కుట్ర

- చంద్రబాబు అరెస్టుతో సానుభూతి రాజకీయం
- బాబు,లోకేశ్ మాటలనే పవన్ వారాహిలో వల్లె వేస్తున్నాడు
- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఫైర్

**విజయవాడ** వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు.స్కిల్ స్కాంలో రూ. 371 కోట్లు మెక్కేసిన చంద్రబాబునాయుడు అరెస్టు, జైలుకు వెళ్లిన నాటి నుంచి టీడీపీ రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని కుట్రలు చేస్తోంది. అయితే ఏం చేసినా ప్రజలు మాత్రం ఒక్క క్షణం కూడా చంద్రబాబు గురించి ఆలోచించడం లేదు. ఎందుకంటే ఈరోజు సీఎం ఆ విధంగా పాలిస్తున్నారు. అందరికీ మేలు చేస్తున్నారు. చంద్రబాబు ప్రజల దగ్గరకు యాక్టర్లను పంపిస్తుంటే, జగన్గారు డాక్టర్లను పంపిస్తున్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్యులు వెళ్తున్నారు. వ్యాధులు గుర్తించి మంచి వైద్యం అందిస్తున్నారు. మరోవైపు అన్ని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.14 ఏళ్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు, తాను ఇది చేశాను.. అని చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. ఎంతసేపూ ఎల్లో మీడియాలో డబ్బా కొట్టుకోవడమే తప్ప. నిజంగా ఆయన ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు.చంద్రబాబు అరెస్టు తర్వాత ఆ సామాజికవర్గానికి చెందిన వారంతా మీటింగ్లు పెట్టుకున్నారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయలేదు. ఆయన ఎన్నో తప్పులు చేశాడు. ఇప్పుడు పాపం పండి, జైలుకు వెళ్లాడు అని. అదే ఆరోజు జగన్ పై తప్పుడు కేసులు పెట్టి, కాంగ్రెస్, టీడీపీ కుట్ర చేసి జైలుకు పంపారు. స్కిల్ స్కామ్లో చంద్రబాబుకు ప్రత్యక్ష ప్రమేయం ఉంది. ఆయన నిధులు విడుదల చేయాలని 13 చోట్ల స్వయంగా సంతకాలు పెట్టారు. ఇవాళ కోర్టుల్లో లాయర్లకు కోట్లు వెదజల్లుతున్నారంటే, ఏ స్థాయిలో చంద్రబాబు దోపిడి చేశారనేది అర్థమవుతుందని అన్నారు.

## నేటితో ముగియనున్న రూ. 2000 నోట్ల చలామణి

**న్యూఢిల్లీ :** రూ. 2000 నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు రేపటితో గడువు ముగుస్తుండటంతో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం రూ. 12,000 కోట్ల విలువైన (3.37 శాతం) 2000 నోట్లు చలామణిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రూ. 2000 నోట్లలో 96 శాతానికి పైగా తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థకు వచ్చాయని చెప్పారు.ఇప్పటివరకూ రూ. 3.43 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు బ్యాంకులకు చేరాయని కేవలం రూ. 12,000 కోట్ల విలువైన నోట్లు మిగిలిఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. 87 శాతం బ్యాంక్ డిపాజిట్లుగా వచ్చాయని, మిగిలినవి ఇతర నోట్లతో ఎక్స్ఛేంజ్ చేసుకున్నారని ఆయన వెల్లడించారు.రూ. 2000 నోటును ఉపసంహరిస్తున్నట్టు ఆర్బీఐ మే 19న వెల్లడించే నాటికి రూ. 3.56 లక్షల కోట్లు వ్యవస్థలో ఉండగా, ప్రకటన వెలువడినప్పటి నుంచి ఇప్పటివరకూ రూ. 3.44 లక్షల కోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగివచ్చాయని చెప్పారు. ఇక అక్టోబర్ 8 నుంచి బ్యాంకులు రూ. 2000 నోట్లను ఖాతాల్లో జమచేయడం, లేదా ఇతర బ్యాంక్ నోట్లతో ఎక్స్ఛేంజ్‌ను నిలిపివేస్తాయని ఆర్బీఐ పేర్కొంది.

## మరో రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల

**న్యూ ఢిల్లీ :** దేశంలోని పలు రాష్ట్రాల్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించిన వార్తలు జాతీయ మీడియాలో తెరపైకి వస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది. తెలంగాణ సహా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఆ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 8 లేదా 10 తేదీల్లో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. ఇక నవంబర్ రెండో వారం లేదా డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబర్ 10 నుంచి 15 మధ్య ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సరూర్ నగర్ హత్యకేసు..

### – నిందితులకు జీవిత ఖైదు

**రంగారెడ్డి** సరూర్ నగర్ హత్య కేసులో నిందితుడికి రంగారెడ్డి కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈమేరకు శుక్రవారం నాడు తీర్పు నిచ్చింది. హైదరాబాద్ లో సరూర్ నగర్ లో జరిగిన నాగరాజు హత్య కేసు సంచలనం సృష్టించింది. మతాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో నాగరాజును నడిరోడ్డుపై యువతి సోదరుడు హత్య చేసిన విషయం తెలిసిందే. ఆశీన్ సుల్తానా, నాగరాజు ఐదేళ్లుగా ప్రేమించుకుని పెళ్ళి చేసుకున్నారు. మే 4, 2022లో నాగరాజును పథకం ప్రకారం సుల్తాన సోదరుడు నాగరాజును హతమార్చాడు. ఏ 1 మోబిన్ అహమ్మద్, ఏ2 మసూద్ అహ్మద్ లను 120బి, 341, 302, రెడ్ విత్ 34, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదు అయ్యాయి.

## భద్రాచలం ఎమ్మెల్యే నిరసన, ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే పోదెం వీరయ్య నిరసన,ధర్నాకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందకుండా పక్కదారి పడుతున్నాయి. సంక్షేమ పథకాలను స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఇష్టరాజ్యాంగ తమ పార్టీకి చెందిన వారికి అందిస్తూ లబ్ధి పొందుతున్నారు. తన ప్రమేయం లేకుండా అధికార పార్టీ నాయకులు పథకాలను వారికి అనుకూలంగా ఉన్నవారికి కట్టబెడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. భద్రాచలం నియోజకవర్గ ప్రతినిధిని మరియు ఒక గిరిజన ఎమ్మెల్యేనైన తన హక్కులను బిఆర్ఎస్ నాయకులు కాల రాస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కార్యకర్తలతో పాటు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు

## ఎస్సై తుది పరీక్షల తేదీల ప్రకటన

**విజయవాడ** ఏపీలో ఎస్సై ఫైనల్ రాత పరీక్ష తేదీలను పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు రిలీజ్ చేసింది. ఈ నెల 14, 15 తేదీల్లో ఫైనల్ పరీక్షలు జరుగనున్నట్లు తెలిపింది. మొత్తం 4 పేపర్లుగా పరీక్ష నిర్వహిస్తారు. 2 పేపర్లు డిస్క్రిప్టివ్, మరో 2 పేపర్లు ఆబ్జెక్టివ్ రూపంలో ఉంటాయి. రాష్ట్రంలోని వైజాగ్, ఏలూరు, గుంటూరు, కర్నూలులో పరీక్షలు జరుగుతాయని బోర్డు పేర్కొంది. రేపటి నుంచి 12వ తేదీ వరకు హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని బోర్డు తెలిపింది..

## గన్మెన్ను చెంపదెబ్బ కొట్టిన హోంమంత్రి

**హైదరాబాద్** తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీ గన్మెన్ను చెంపదెబ్బ కొట్టారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం కార్యక్రమంలో ఈ ఘటన జరిగింది.

లసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో వెంటనే బొకేను అందించలేదని గన్ మెన్ చెంపపై హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ కొట్టారు

## స్వరాష్ట్రలోనే బతుకమ్మకు ప్రాధాన్యం

**నాగర్ కర్నూల్** స్వరాష్ట్రలోనే బతుకమ్మకు ప్రాధాన్యం పెరిగిందని సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకున్నామని గ్రామ సర్పంచ్ నాగ రవిశంకర్, సింగిల్ విండో చైర్మన్ హనుమంతు రెడ్డి, అన్నారు. శుక్రవారం లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి , సూరాపూర్, రాంపూర్, గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవిశంకర్ , పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నమని ప్రతి సంవత్సరం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాక మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి బ్యాక్ ద్వారా రుణాలు అందజేయడం జరిగిందని, గర్భిణీ స్త్రీలకు అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి 102 అంబులెన్స్ ద్వారా గర్భిణీ స్త్రీలకు హాస్పటల్ కి వెళ్లేందుకు సౌకర్యకరంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు చేసుకున్న వారికి కెసిఆర్ కిట్టు అందజేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో 50 శాతం మహిళా సర్పంచులకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని అన్నారు, ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రేషన్ బియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు, వసతి గృహాలలో పాఠశాలల్లో సన్న బియ్యంతో కూడిన ఆహారము అందజేయడం జరుగుతుందని, బాలికల చదువుల కోసం ఎన్నో రెసిడెన్షియల్ పాఠశాలను నెలకొల్పి విద్యలు అందించడం జరుగుతుందని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామాలలో పేద ప్రజలకు వృద్ధాప వితంతు ఒంటరి మహిళలకు 2016 , వికలాంగులకు 4016, పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ అని కొరియాడారు , ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా కూడా మట్టి రోడ్లలో సిసి రోడ్లుగా ఏర్పాటు చేసిందని, అదేవిధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అమలు అయ్యే విధంగా చూస్తున్నారని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఎవరైనా అనారోగ్యాలకు గురైన వారికి ఎల్ వో సి, సీఎం రిలీఫ్ ఫండ్, అందజేసి ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని కోరారు

.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, వివిధ గ్రామాల సర్పంచులు బాత్క లక్ష్మమ్మ, మైలగని బలకిస్తమ్మ, బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల సుదీర్ గౌడ్, అంబట్ పల్లి టిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు బండపల్లి వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రాజు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, వెంకటయ్య,మాజీ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాధవులు గౌడ్, రేషన్ డీలర్లు శైలజ అరవింద్ గౌడ్ పరమేశ్వర్ రెడ్డి, మహిళా సంఘాల అధ్యక్షులు సైదా, వెంకటమ్మ రేణుక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ప్రేమ, అంగన్వాడి కార్యకర్తలు పుష్ప, గ్రామ ప్రజలు మహేష్ ,వెంకటయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ హామీల కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

**పెద్దపల్లి** ఓట్ల కోసం దొంగ హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తూ, బీఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి, రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా పబ్బం గడిపిన నాయకులు ఆరు గ్యారెంటీ పథకాలు అని డ్రామాలు ఆడుతున్నార న్నారు. కాంగ్రెస్ అధికారం ఉన్న రాష్ట్రాల్లో రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు ఇలాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడైనా 24గంటల ఉచిత విద్యుత్తు రైతాంగానికి అందిస్తున్నారా అని ప్రశ్నించారు. మొండి చేయికి ఓటేస్తే మూడు గంటల కరెంటు వస్తుందని కారు గుర్తుకు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, గత రెండు పర్యాయాలు ఆదరించిన విధంగానే మరోసారి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గులాబీ జెండా ఎగిరేలా సహకరించాలన్నారు. బీఆర్ఎస్ తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు ప్రలోభాలకు లొంగ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొన్నారు

## యువత ఆపదలో ఆదుకోవడం అభినందనీయం



**కమాన్ పూర్** యువత ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయమని కమాన్ పూర్ ఎస్సై భేతి రాములు అన్నారు. శుక్రవారంకమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రేమ్ గత సంవత్సర కాలంగా బ్రెయిన్ క్యాన్సర్ తో పోరాడుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమ్ వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించే క్రమంలో సేవ్ ప్రేమ్ అంటూ కొంత మొత్తాన్నీ జమ చేసిన క్రమం లో , దురదృష్టవశాత్తు ప్రేమ్ మరణానంతరము ప్రేమ్ తల్లి,భార్య,సంవత్సరం కూడా నిండని బాబు ఇలా ఏ అండా లేక అప్పుల పాలు అయి ఉన్న వారి కుటుంబానికి అండగా నిలబడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులంతా కలిసి తమ సాయాన్ని ప్రేమ్ కి నివాళులు గా అందిస్తూ జమ చేసిన మొత్తం రూపాయలు 1,13,700/- ఎస్సై రాములు చేతుల మీదుగా ప్రేమ్ కుటుంబ సభ్యులకి అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు చేయాలని కోరారు. హెల్పింగ్ హాండ్స్ వారు ఇప్పటివరకు చాలా కార్యక్రమాలు చేశారని మున్ముందు ఆపదలో ఉన్నవారిని ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ మాట్లాడుతూ ప్రేమ్ కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం అందించిన ప్రతీ హెల్పింగ్ హ్యాండ్ కి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. జమ అయిన మొత్తాన్ని ప్రేమ్ కుమారుడి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది అని,విధి వంచించిన ప్రేమ్ కుటుంబానికి మానవత్వాన్ని బ్రతికస్తూ వీలైనంత ఆర్థిక సాహాయం వారి కుటుంబానికి అందించే దాతలు ముందుకు రావాలని, సాయం అందించే వారు 8332033669 నంబర్ కి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, మెదగోని విజయ్,రెడ్డి చైతన్య, గడ్డం ప్రకాష్, మల్యాల రమేష్,కొత్తపల్లి సతీష్, బుర్ర శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి,జంగిలి పోచాలు, జంగిలి కనకయ్య పాల్గొన్నారు.

# ఎందుకు పనికిరాని పీఆర్ఓలు.?



- ప్రెస్ నోట్లు రాయడానికి రాదు. మీడియా ప్రతినిధులతో సంబంధాలు ఉండవు
- మంత్రులను, ఎమ్మెల్యేలను, అధికారులను జర్నలిస్టులతో కలవనివ్వరు
- మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం అర్హత లేకున్నా పిఆర్వోలా.?
- జర్నలిస్టులకు ఇచ్చే గిఫ్టులు వాళ్ల బంధువులకు, మిత్రులకు పంచుకుంటారో.? అమ్ముకుంటారో.?
- ప్రభుత్వం ఇచ్చే ద్విచక్ర వాహనాలు, కార్లు సొంతానికి వాడుకోవడం కాలక్షేపంగా తిరగడం
- పిఆర్ఓల పోస్టులతో ప్రజలకు కనీస ఉపయోగం లేదు, నష్టమే తప్ప
- ప్రభుత్వం ఇచ్చే జీతాలు అలవెన్సు ఖజానాపై వృథా భారం
- ఎమ్మెల్యేల, మంత్రుల, పోలీసు అధికారుల వద్ద పిఆర్ఓ లను వెంటనే తొలగించండి

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** పిఆర్ఓ అంటే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఈ పేరు చెప్పుకొని ఎలాంటి విధులు నిర్వహించకుండా నెల నెల జీతాలు, ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు తీసుకుంటూ ప్రజలతో మీడియా ప్రతినిధులతో సత్సంబంధాలు లేకుండా కొంతమంది పుణ్యానికి జీతాలు తీసుకొని కాలం వెల్లదిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారుల వద్ద పిఆర్ఓ పోస్టులో ఉన్న ఉద్యోగులు మీడియాకు సరైన సమాచారం ఇవ్వడం లేదు అసలు వీళ్ళకు పిఆర్వోలుగా మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం అర్హత ఉందా.? బీసీజె, ఎంసిజె చేయని వాళ్ళు పిఆర్వోల పోస్టులో ఉన్న చాలామందికి వార్తలు రాయడానికి రాదు, ఇంకా దారుణం ఏమిటంటే కొంత మందికి వార్త ఎలా రాయాలో కూడా తెలియదు. అలాంటివాళ్లు పిఆర్వోలుగా చలామణి అవుతూ పుణ్యానికి జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ వాహనాలు ఉపయోగిస్తూ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్నారు.

### పోలీస్ శాఖలో పిఆర్ ఓ లు..

పోలీస్ శాఖలో జిల్లా ఎస్పీలకు, కమిషనర్లకు పిఆర్వోలుగా ఉన్న వ్యక్తులు అసలు మీడియాతో వీళ్ళకు సంబంధాలు లేకపోవడం అధికారుల ప్రెస్ నోట్లను తెలుగులో డ్రాఫ్ట్ చేసి ఇవ్వకపోవడం జరుగుతుంది. వాస్తవానికి చాలామందికి ప్రెస్ నోట్లు రాయడానికి రాదు. ఏదో రికమండేషన్ ల మీద పిఆర్ఓ పోస్ట్ తీసుకొని జీతాలు, ప్రభుత్వ వాహనాలు ఉపయోగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. జర్నలిస్టులకు అధికారులకు మధ్య సమాచారాన్ని కూడా ఇవ్వకుండా అధికారులను కలవకుండా చూసుకుంటారు. ఇదే కాకుండా కొంతమంది పిఆర్ఓ లు ఆ పోస్ట్ ని అడ్డం పెట్టుకొని స్థానిక పోలీసులతో, ప్రభుత్వ అధికారులతో సెటిల్మెంట్లు చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. ప్రభుత్వమిచ్చే వాహనాలు వీళ్ళ సొంత పనులకు ఉపయోగించుకుంటూ కనీసం మెయింటెనెన్స్ కూడా చేయకుండా గాలికి వదిలేస్తున్నారు. ఇలా పోలీసు శాఖలో పిఆర్వోలు ఉండి వృథా అని వీళ్ళకు జీతాలు ప్రభుత్వఇచ్చే కారు, బైకులు వృథా తప్ప వీళ్ళతో చిల్లిగవ్వ పని కూడా కావడం లేదన్న సంగతి ప్రభుత్వ పెద్దలు గమనించకపోవడం విడ్డూరం. వీళ్ళ పేరుతో ప్రజా సొమ్ము పూర్తిగా దుర్వినియోగం అవుతుందని వెంటనే వీళ్ళని తొలగించాలని ప్రజలు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యే మంత్రుల పిఆర్వోలు..

ఎమ్మెల్యే, మంత్రుల, పిఆర్ఓలు వీళ్ళ కోసం ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది వీళ్ళ వ్యవహారం చూస్తే ముఖ్యమంత్రి కి తక్కువ మంత్రులకు ఎక్కువ ఉన్నట్లుగా ఉంటుంది వ్యవహారం. మీడియా ప్రతినిధులకు సమాచారం కూడా ఇవ్వడానికి వీలు లేనంత బిజీగా ఉంటారు వీళ్ళు కనీసం రిపోర్టర్ల ఫోన్లు కూడా ఎత్తరు చాలామందికి ప్రెస్ నోట్ లు రాయడానికి రాదు. వీళ్ళ డ్యూటీ ఓన్లీ ప్రజా ప్రతినిధుల పేర్లతో సెటిల్మెంట్లు చేసుకోవడం అధికారులను పిలుచుకొని ఎక్కడ ఎలా సెటిల్మెంట్లు చేయాలో పాచికలు వేయడం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మీడియా ప్రతినిధులు ఎప్పుడైనా మంత్రులను కలవాలి అంటే వీళ్ళు కలవనీయరు ముందుగా వీళ్లే అడ్డుకుంటారు ఒక కింత చెప్పాలంటే పిఆర్వో పోస్ట్ లా పోస్టే అవసరమే లేదు. అన్ని పనులు పిఏలే చూసుకుంటుంటే పిఆర్వోలు ఎందుకు వీళ్లకు రిపోర్టర్లతో ప్రజలతో సత్సంబంధాలే ఉండవు. కనీసం మీడియా ప్రతినిధులతో కూడా సంబంధాలు అంతంత మాత్రమే వీళ్లకు ప్రభుత్వ వాహనాలు, ఏసీ రూములు నెల నెల జీతాలు అన్ని వృథానే వీళ్ళ కోసం వెచ్చించే ప్రజల సొమ్ము ఖచ్చితంగా దుర్వినియోగమే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పండుగల సమయంలో మీడియా ప్రతినిధులకు సంబంధిత మంత్రులు, పోలీస్ కమిషనర్లు ఇచ్చే గిఫ్ట్ లను సైతం ఈ పిఆర్ఓ లు అమ్ముకోవడమో, బంధువులకు ఇచ్చుకోవడమో జరుగుతుందని అయిన ఎవరికి తోచినట్టు వారు దోచేసుకుంటున్నారు. ఈ విషయం మంత్రులకు ఎమ్మెల్యేలకు పోలీసు ఉన్నత అధికారులకు తెలియకపోవడం విడ్డూరం. వాళ్ల కింద పని చేసే పిఆర్వోల నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని పసిగట్టలేని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సమస్యలను పసిగట్టి తీరుస్తారు అనుకోవడం భ్రమే కదా.?

## సచివాలయంలోకి అనుమతి లేదని

# అడ్డుకున్నారు: ఎమ్మెల్యే సీతక్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** నియోజకవర్గ పనుల కోసం తాను సచివాలయానికి వెళ్తుంటే అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయం ప్రధాన ద్వారం ముందు సీతక్కకు చేదు అనుభవం ఎదురైంది. సచివాలయంలోకి అనుమతి లేదని చెప్పడంతో ఆమె కారు దిగి నడుచుకుంటూ లోనికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోందన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులపై తాను సచివాలయానికి వచ్చానని, లోపలికి వెళ్తుంటే పోలీసులు తనను అడ్డుకున్నారన్నారు. సచివాలయ నిర్మాణాన్ని ఈ ప్రభుత్వం ఎంతో గొప్పగా చూపిస్తోందని, కానీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను లోనికి ఎందుకు అనుమతించడంలేదని ప్రశ్నించారు. ఇది చాలా అవమానమని, తాను రచ్చ చేయాలి అనుకుంటే చేయగలను.. కానీ ప్రజా సమస్యలపై ఇక్కడకు వచ్చానన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల మధ్యకు వచ్చేది ఉండదని, పైగా వచ్చే వాళ్లను అడ్డుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారన్నారు. సచివాలయం కేవలం బీఆర్ఎస్ నేతలకేనా? అని నిలదీశారు. ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావొద్దని సచివాలయం ముందు బోర్డ్ పెట్టండి అని చురక అంటించారు. హోంమంత్రిగా ఉండి గన్‌మెన్లను కొట్టడం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ విషయమై పోలీసులకు పౌరుషం రావాలని, హోంమంత్రి వెంటనే సంబంధిత గన్‌మెన్‌కు క్షమాపణ చెప్పాలని సీతక్క డిమాండ్ చేశారు.

## టీచర్ల బదిలీలపై ఈనెల 19వరకు

# హైకోర్టు స్టే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** స్కూలు అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీపై ఈనెల 19 వరకు స్టే తెలంగాణలో టీచర్ల బదిలీలపై ఈ నెల 19 వరకు హైకోర్టు స్టే విధించింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీపై స్టే కొనసాగనుంది. రంగారెడ్డి జిల్లా టీచర్ల లంచ్ మోషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతుల తర్వాతే బదిలీలు చేయాలని న్యాయవాది బాలకిషన్ రావు వాదనలు వినిపించారు.

## స్పీడు పెరిగింది

# బ్రేకర్ ఏది.?

- స్పీడ్ బ్రేకర్లు లేక పెరిగిన ప్రమాదాలు - ఫుట్ పాత్ ల కబ్జాతో ప్రమాదాలకు గురవుతున్న పాదాచారులు
- రోడ్డు దాటాలంటే ప్రాణం ఉంటుందో పోతుందో తెలియని పరిస్థితి
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రాణాలు కాపాడాలని విన్నపాలు





**(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)**

నగరంలో ప్రధాన రహదారులలో రోడ్లు వేయడంతో వాహనాదారులు ఇష్టారాజ్యాంగ ప్రయాణం చేస్తూ పాదాచారుల ప్రాణాలు తీస్తున్నారు. నగరంలో చాలా రోడ్లపై ఎక్కడ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాదారుల స్పీడుకు హద్దు అదుపు లేకుండా పోయింది. దానితో రోడ్డు దాటాలన్న రోడ్లపై నడవాలన్న (ఎందుకంటే ఫుట్ పాత్ లు కబ్జా అయిపోయినాయి కాబట్టి) వాహనదారుల రూపంలో మృత్యువు వెంటాడుతోంది. స్కూలు, హోటల్లు, కార్యాలయాల వద్ద ప్రజలు రోడ్డు దాటుతుంటారు అయితే అక్కడ స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాదారులు అతివేగంతో వచ్చి పాదాచారుల ప్రాణాలు తీస్తున్నారు. నగరంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రోడ్లపై రంబుల్ స్ట్రిప్స్ వేస్తున్నారు కానీ దానివల్ల స్పీడు కంట్రోల్ కావడం లేదని వాహనదారులకు ఒళ్ళు నొప్పులు, నడుం నొప్పులు, వాహనాలు పాడైపోవడం తప్ప స్పీడ్ ఎక్కడ కంట్రోల్ కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంబుల్ స్ట్రిప్స్ తో స్పీడ్ కంట్రోల్ అవ్వడం లేదన్న సంగతి. అధికారులకు పాలకులకు తెలియకపోవడం సిగ్గుచేటని గతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి వాహనాల స్పీడుని కంట్రోల్ చేసేవారు కానీ అంతర్జాతీయ నగరం అంటూ రంబుల్ స్ట్రిప్స్ వేసి వాహనాదారుల ఆరోగ్యంతో చెలగాటం ఆడడంతో పాటు స్పీడు కంట్రోల్ కాక ప్రజల ప్రాణాలు పోతున్నాయి. దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి ఒకసారి ఆలోచించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రమాదాలకు నిలయంగా తార్నాక రహదారి..

తార్నాక నుంచి లాలాపేట్ వెళ్లే రహదారిలో స్పీడ్ బ్రేకర్స్ లేవందున వాహనదారులు స్పీడ్ గా వెళ్లడం ద్వారా ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డులో సెంటెన్స్ స్కూల్, డేవిడ్ స్కూల్, కాలేజీలో ఉండడంతో చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న తాజా కిచెన్ ముందు ఒక మహిళా రోడ్డు దాటుతూ స్పీడ్ గా వచ్చిన బస్ కింద పడి చనిపోవడం జరిగింది. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా ప్రజలకు ఇంత ఇబ్బందికరంగా మారిన అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రజలు ఓట్లేసి గెలిపించిన అటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసినారు. పాలకులు అధికారులు ఎక్కువ సమయం తమ సొంత పనులకే కేటాయించడంతో అసలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటన్న దానిపై కనీస అవగాహన కూడా లేకుండా పోయింది. హైదరాబాద్ పరిధిలో స్పీడ్ బ్రేకర్లు లేక ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు గానీ ఆలోచించి ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు పని చేయవలసినటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తార్నాక లోని తాజా కిచెన్ హోటల్ యజమాని జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ ఆక్రమించి తనకు అనుకూలంగా ర్యాంప్ ఏర్పాటు చేసుకున్నారు మరి పాదాచారులు ఎలా నడవాలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ కె తెలియాలి. ఫుట్ పాత్ కబ్జా చేసి నన్ను ఎవడు ఏమి చేయలేడు అనే విధంగా తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో తార్నాక నడిబొడ్డున ఇంత దారుణం జరుగుతున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రపోతున్నారా.? అని ప్రజలు మండిపడుతున్నారు. ఈ వ్యవహారం అంతా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల కన్ను సైగల్లో జరుగుతుందని వాళ్లకి అందవలసిన ముడుపులు భారీ మొత్తంలోనే అంది ఉంటాయని అందుకే వాళ్ళ కళ్ళ ముంగట ప్రజల వాడుకలో ఉన్నటువంటి ఫుట్ పాత్ బహిర్గంగా కబ్జా చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కట్టే వివిధ పన్నుల ద్వారా లక్షల జీతాలు తీసుకునే ప్రభుత్వ అధికారులు అదే ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఇప్పటికైన అధికారులు గానీ ప్రజలు ఓట్లు వేసినా పాపానికి ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డటువంటి నాయకులు తార్నాక నుంచి లాలాపేట్ వరకు ప్రజల ప్రాణాల కోసం స్పీడ్ బ్రేకర్లు వేయాలని అలాగే తాజా కిచెన్ కబ్జా చేసినటువంటి ఫుట్ పాత్ తిరిగి స్వాధీనం చేసుకొని తాజా కిచెన్ పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పాదాచారులు కోరుతున్నారు.

## బీజేపీ శ్రేణులు ఆశించిన స్థాయిలో

# పనిచేయడం లేదు..!

- బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి
- బీజేపీకి ఓటేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- కేసీఆర్ సర్కార్‌పై విసిగిపోయారు
- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో బండి సంజయ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో బండి సంజయ్ రాజకీయ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ పై విసిగిపోయిన ప్రజలు ఎప్పుడెప్పుడు ఓడించాలా? బీజేపీకి ఓటేయాలని ఎదురు చూస్తున్నారు అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ శ్రేణులు మాత్రం ఆశించిన స్థాయిలో యాక్టివ్ గా పనిచేయడం లేదు అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి.. ప్రతి బీజేపీ కార్యకర్తలో మోడీ ఆవహించాలి.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేదాకా పోరాడాలి అని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ కనబడటం లేదని టెన్షన్ పడుతున్నారా? కేసీఆర్ బేషుగ్గా ఉన్నాడట.. చుక్క ముక్క వేసుకుని ఎంజాయ్ చేస్తున్నడట అని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ సడ్డకుడి కొడుకును ఇంటికి రానీయడం లేదు.. కేసీఆర్ కుటుంబంలో లొల్లి స్టార్టైందన్నారు. మోడీ చెప్పింది అక్షరాల నిజం.. కేసీఆర్ బట్టేబాజ్ మాటలు మాట్లాడతాడు.. కొడుకును సీఎం చేయాలనుకున్నాడు.. హరీశ్ రావు అలిగిండు.. కవిత ఇంట్లోనే మకాం వేయడంతో సీఎంను చేసే నిర్ణయాన్ని వాయిదా వేసిండు.. కేసీఆర్ కు నిజంగా దమ్ముంటే, మనిషివైతే కేటీఆర్ ను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశాడు. తెలంగాణపై కేసీఆర్ రూ.5 లక్షల కోట్ల అప్పు చేసిండు అని బండి సంజయ్ ఆరోపించాడు. వాటిని ఎట్లా తీరుస్తుందో బీఆర్ఎస్, చెప్పడం లేదు.. ఈ సమస్యకు ఏకైక పరిష్కారం మోడీ ప్రభుత్వం చూపుతుందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అప్పులు తీరతాయి.. లేకపోతే తెలంగాణ పరిస్థితి శ్రీలంకలా తయారయ్యే ప్రమాదముంది అని ఆయన చెప్పుకొచ్చారు. ప్రజలు బీజేపీ పట్ల విశ్వాసంగా ఉన్నారు. ఆదరిస్తున్నరు. అందుకు అనుగుణంగా కష్టపడి పోరాడి కేసీఆర్ పాలనను గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో కొట్టుకుపోతోంది.. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులే లేరుని ఆయన ఆరోపించారు. కేవలం ఒక సెక్షన్ మీడియా కాంగ్రెస్ ను లేపుతోంది. అటు ఇటు కానోడిని ఎంత లేపితే మాత్రం సంసారానికి పనికివస్తాడా? కాంగ్రెస్ ది కూడా అదే పరిస్థితి అంటూ బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ కుటుంబం కావాలనే కాంగ్రెస్ ను తిడుతూ బీజేపీ గ్రాఫ్ ను దెబ్బతీసే కుట్ర చేస్తోంది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పెంచేది బీఆర్ఎస్ పార్టీ.. ఎందుకంటే బీజేపీ కనుక అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ కు పుట్టగతులుండవని, అవినీతిని లెక్కించి జైలుకు పంపుతారనే భయం కేసీఆర్ కు పట్టుకుంది.. ప్రధాని మోడీ కూడా ఇదే చెప్పడంతో కేసీఆర్ కు ఏకంగా జ్వరం వచ్చింది అని బండి సంజయ్ చెప్పారు. హోంమంత్రి మహమూద్ అలీ ఎందుకు మంత్రిగా ఉన్నాడో తెల్వదు అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. పోలీస్ ను చెంప మీద కొట్టిండు.. పూలబోకే ఇవ్వలేదని కొట్టిండు.. సిగ్గుండాలే. పోలీసులేమైనా నీ ఇంటి పనిమనుషులనుకున్నవా? ఇదేం పద్ధతి? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ద్రోహులంతా బీఆర్ఎస్ లో ఉన్నారు.. పదవులు అనుభవిస్తున్నారు.. 4 కోట్ల మంది ప్రజల కోసం తెలంగాణ రాష్ట్రం ఇస్తే.. 4 గురే రాజ్యమేలుతుంటే ఇంకెన్నాళ్లు భరించాలి.. ఇక సమయం లేదు.. ఇదే లాస్ట్. ఎన్నికలే ఫైనల్.. పొరపాటున కేసీఆర్ మళ్లీ సీఎం అయితే రాష్ట్రం సర్వనాశనమైతది అంటూ బండి సంజయ్ ఆరోపించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588